నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 2-4-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్:బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 175 పేజీలు:6 వెల: రూ.1/-

20మంది ఎస్ఐల బదిలీలు

కరీంనగర్, ఏప్రిల్ 1:రామగుండం కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న 20 మంది సబ్ ఇన్స్పెక్టర్లను బది లీ చేస్తూ పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. రామగుండం సీఎస్బీలో పని చేస్తున్న కె.నరేశ్‌ను కన్నేపల్లి పీఎస్‌కు, లక్షెట్టిపేటలో పని చేస్తున్న కె. ప్రసాద్‌ను దండేపల్లికి, నీల్వాయిలో పనిచేస్తున్న జి. నరేశ్‌ను తాళ్లపల్లి గురిజాలకు, నన్నెల్‌లో పని చేస్తున్న ఎస్.రాజశేఖర్‌ను తాండూర్‌కు, గోదా వరిఖని వన్‌టౌన్‌లో పని చేస్తున్న పి. సుబ్బారావును నీల్వాయికి, మందమర్రి ఎస్ఐ-2గా పని చేస్తున్న కె.మహేందర్‌ను భీమినికి, హాజీపూర్‌లో పని చేస్తున్న జి. ఉదయ్‌కిరణ్‌ను కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వీఆర్‌కు, భీమినిలో పని చేస్తున్న ఎస్.వెంకటేశ్‌ను గోదావరిఖని వన్‌టౌన్‌కు, కన్నే పల్లిలో పనిచేస్తున్న జి.సురేశ్ వర్మను మంచిర్యాల టౌన్‌కు, మంచిర్యాల టాస్క్‌ఫోర్స్‌లో పని చేస్తున్న ఎ.మధుసూదన్ రావును బసంత్‌నగర్‌కు, గోదావరిఖని ఏసీపీ కార్యాలయంలో పనిచేస్తున్న టి.సత్యనారాయణను ధర్మారంకుఁ బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

మరింత పకడ్బందీగా గొర్రెల పంపిణీ : మంత్రి తలసాని

హైదరాబాద్, ఏప్రిల్ 1: రాష్ట్రంలో గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. శనివారం బీఆర్‌కే భవన్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి 2 వ విడత గొర్రెల పంపిణీ పై జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్‌నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ మానసపుత్రిక గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని 2017 లో ప్రారంభించగా రాష్ట్రంలో 7.31 లక్షల మంది గొర్రెల పెంపకందారులను అర్హులుగా గుర్తించామని వెల్లడించారు.మొదటి విడతలో 50 శాతం మంది లబ్ధిదారులకు గొర్రెల యూనిట్లు పంపిణీ చేశామని వివరించారు.మిగిలిన వారికి రెండవ విడతలో పంపిణీ చేస్తామని ప్రకటించారు.

గొర్రెల రవాణాకు జీపీఎస్ సౌకర్యం తో కూడిన వాహనాలను ఉ పయోగిస్తామని వెల్లడించారు.రాష్ట్రంలో పెరిగిన గొర్రెల సంపదకు అనుగుణంగా దాణా కొరత లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారులు తమ సొంత భూములలో పశుగ్రాసం పెంచుకొనేందుకు సబ్సిడీపై గడ్డి విత్తనాలను సరఫరా చేస్తామని అన్నారు.

'టీఎస్‌పీఎస్సీ కమిటీకి నోటీసులు ప్రజలను ఫూల్స్ చేసే వార్తే'

హైదరాబాద్ ఏప్రిల్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్) టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజ్ లో రాష్ట్ర ప్రభుత్వం సిట్ వేయలేదని... ప్రస్తుతం విచారణ చేస్తున్న సిట్ కేవలం పోలీసులు వేసుకున్నదే అని బీజేపీ నేత ఇంద్రసేనారెడ్డి వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... టీఎస్పీఎస్సీ కమిటీకి నోటీసులు అనే వార్త ప్రజలను ఫూల్స్ చేసేదే అని అన్నారు. రాష్ట్రంలో వేసిన సిట్‌లపై తమకు నమ్మకం లేదని, సిట్ వేశారంటే ఆ కేసును పర్మనెంట్‌గా పెండింగ్‌లో పెట్టడమే అని విమర్శించారు. ఇప్పటి వరకు వేసిన ఏ సిట్ కూడా పూర్తి స్థాయిలో పనిచేయలేదన్నారు. టీఎస్‌పీఎస్సీ ఇండిపెండెంట్ బాడీ... కానీ ఆ సంస్థ చైర్మన్‌ను కేసీఆర్ ఇంటికి ఎందుకు పిలిపించుకున్నారని ప్రశ్నించారు. తీగలాగితే తన డొంక బయటపడుతుంది అనే టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌ను ఇంటికి పిలిపించుకుని మాట్లాడారని మండిపడ్డారు. సీక్రెట్ ప్లేస్‌లోకి వెళ్లే అధికారం టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌కు కూడా ఉండదని తెలిపారు. క్వశ్చన్ పేపర్ ఎక్కడ ప్రింట్ చేస్తారో మెంబర్ సెక్రటరీకి తప్ప ఎవరికీ తెలియదన్నారు. టీఎస్‌పీఎస్సీని చెప్పుచేతల్లో పెట్టుకుని తనకు కావాల్సిన విధంగా పని చేయించుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేసిందని ఆయన ఆరోపించారు.సీల్డ్ కవర్‌లో తెస్తే ఎందుకు ఓపెన్ చేయాల్సి వచ్చిందని... కంప్యూటర్‌లో ఎందుకు పెట్టాల్సి వచ్చిందని ప్రశ్నించారు. పేపర్‌లు టీఎస్‌పీఎస్సీకి ఆన్‌లైన్‌లో, సీల్డ్ కవర్, వాట్సాప్‌లో తెప్పించారా.. ఎలా తెప్పించారని నిలదీశారు. టీఎస్‌పీఎస్సీలో సెక్యూరిటీ విధానాలు పాటించారా లేదా అని అడిగారు. సీక్రెట్ రూంలో సీసీ కెమెరాలు ఉన్నాయా లేవా... ఉంటే వివరాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే టీఎస్‌పీఎస్సీ అంశంపై రాష్ట్రపతికి లేఖ రాయాలన్నారు. టీఎస్‌పీఎస్సీ కమిటీ సభ్యులపై చర్యలు తీసుకునే అధికారం ఒక్క రాష్ట్రపతికి మాత్రమే ఉంటుందని... గతంలో కిరణ్ కుమార్ రెడ్డి ఇదే తరహాలో వ్యవహరించారని గుర్తుచేశారు. డబ్బుకు కక్కుర్తి పడి కేసీఆర్ ఇలాంటి పనులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఎస్‌పీఎస్సీ కమిటీ సభ్యులపై చర్యలు తీసుకునే హక్కు పోలీసులకు లేదనని ఇంద్రసేనారెడ్డి స్పష్టం చేశారు.

దేశంలో రైతు సంఘటిత శక్తిని ఏకం చేద్దాం.. సీఎం కేసీఆర్ పిలుపు

హైదరాబాద్, ఏప్రిల్ 1: దేశంలో రైతు సంఘటిత శక్తిని ఏకం చేద్దామని బీఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. 14 మంది ప్రధానులు మారినా దేశ ప్రజల తలరాత మాత్రం మారలేదు అని కేసీఆర్ పేర్కొన్నారు. మహారాష్ట్ర షెట్కారీ సంఘటన్ రైతు నేత శరద్ జోషి ప్రణీత్ తో పాటు పలువురు రైతు నేతలు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందరభంగా వారందరికీ సీఎం కేసీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగించారు. బీఆర్ఎస్‌లో చేరిన మరాఠా రైతు సంఘం నేతలకు సాదర స్వాగతం. రైతుల పోరాటం న్యాయబద్ధమైనది. తలచుకుంటే సాధ్యం కానిదంటూ ఏమీ ఉండదు. చిత్తశుద్ధితో పని చేస్తే గెలిచి తీరుతాం. నా 50 ఏండ్ల రాజకీయ అనుభవంలో ఎన్నో అటుపోట్లు ఎదుర్కొన్నాను. తెలంగాణలో ఏం చేశావో మీరంతా ఒకసారి చూడండి. కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించండి అని కేసీఆర్ రైతు నేతలకు సూచించారు.

13 నెలల పాటు దేశ రాజధానిలో రైతులు పోరాడారు అని కేసీఆర్ గుర్తు చేశారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన రైతులను ఉగ్రవాదులన్నారు.. ఖలీస్తానీలన్నారు.. వేర్పాటువాదులన్నారు. రైతుల పోరాటంతో మోదీ దిగివచ్చి క్షమాపణ చెప్పారు. 750 మంది రైతులు చనిపోతే ప్రధాని కనీనం స్పందించలేదు. మన దేశంలో దేనికి కొదవ లేదు. అయినప్పటికీ రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అని కేసీఆర్ పేర్కొన్నారు.

తెలంగాణ ఏర్పడక ముందు రైతులు, చేనేతలు ఆత్మహత్యలు చేసుకునేవారు అని కేసీఆర్ గుర్తు చేశారు. వ్యవసాయాన్ని సుస్థిరం చేశాక రైతుల ఆత్మహత్యలు ఆగాయి. రైతుల గోస చూసి నాకు కన్నీళ్లు వచ్చేవి. దేశంలో 94 లక్షల ఎకరాల్లో వరి పండుతుంది. అందులో 56 లక్షల ఎకరాల వరి తెలంగాణలోనే పండుతుంది అని కేసీఆర్ తెలిపారు.

బి.సిలకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్ల కై 3న ఛలోఢిల్లీ

-పార్లమెంట్ వద్ద భారీ ప్రదర్శన

హైదరాబాద్ ఏప్రిల్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బి.సి లకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ -3న పార్లమెంట్ వద్ద భారీ ప్రదర్శన జరపాలని నిర్ణయించినట్లు రాజ్యసభ జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య తెలిపారు. ఈరోజు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన కోర్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ అంధోళన కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, ఒరిస్సా రాష్ట్రాల నుండి వేలాది మంది పోల్గొంటారని తెలిపారు. ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ - పార్లమెంట్ ఎన్నికలలో బి సి లకు అన్ని రాజకీయ పార్టీలు బి సి లకు 50 శాతం టికెట్లు ఇవ్వాలని కోరారు. బి.సి లకు అన్యాయం చేసే పార్టీల బరతం పడతామని హెచ్చరించారు. ఈ దేశంలో బి.సి లను బిచ్చగాళ్ళను చేశారని విమర్శించారు. బి.సిలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండ గొర్రెలు ? బర్రెలు ?పందులు ? పెన్షన్లు ఇచ్చి ఓట్లు వేయించుకొని బి.సిలను శాశ్వత బిచ్చగాళ్ళను చేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ రచన సమయంలోనే బి.సిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాలలో రిజర్వేషన్లు పెడితే ఎంతో ప్రగతి జరిగేది. కులతత్వం కనీస స్థాయికి వచ్చేది. ఈ దేశంలో బీసీలుగా పుట్టాడమే నేరమా! రాజ్యాంగ బద్ధమైన హక్కులు ఇవ్వరు. ప్రజా స్వామ్య బద్ధమైన ఇవ్వరా! మేము భారత మాత బిడ్డలమ్ కాదా! కుళ్ళు రాజకీయాలు ? స్వార్థ రాజకీయాల కోసం మా భవిష్యత్ దెబ్బ తీస్తారా!అని ప్రశ్నించారు. అన్ని రాజకీయ పార్టీలు బి సి లను ఓటు బ్యాంకు గా వాడుకుంటున్నారు. రాజ్యాధికారంలో వాట ఇవ్వకుండా 75 సం.లుగా అన్యాయం చేస్తూన్నారు. జెండాలు మోసుకుంటు, జిందాబాద్ ల నినాదాలు ఇస్తూ బిసిలను వాడుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి బిసి జాతీయ కన్వీనర్ గుజ్జ సత్యం, ఎర్ర సత్యనారాయణ,రాజేందర్, అనంతయ్య, అంజి, వేముల రామకృష్ణ, సతీష్, ఎం.పృథ్వీ రాజు గౌడ్, నిఖిల్, సురేష్, పండరి నాథ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఆర్థిక సంవత్సరంలో మన జీవితాలపై ఆర్థిక ప్రభావం

హైదరాబాద్ ఏప్రిల్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);శనివారం నుంచి ప్రారంభమవుతున్న కొత్త ఆర్థిక సంవత్సరం (2023-24) మన జీవితాలపై అధిక ప్రభావం చూసే ఆస్కారం ఉంది. ఔషధాల ధరల నుంచి టోల్ పన్నులు పెరగడం వరకు అన్నీ సగటు మానవుని జీవితాల్లో మార్పులు తీసుకురానున్నాయి. అవేమిటో చూద్దాం...

-ఏప్రిల్ 1వ తేదీ నుంచి బంగారం ఆభరణాలన్నింటినీ ఆరంకెల హెచ్‌యూబీడీ ఆల్ఫాన్యూమరిక్ నంబర్‌తో ఉన్నవి మాత్రమే అమ్మాలి.

-జాతీయ హైవేలు, ఎక్స్‌ప్రెస్ వేలపై టోల్ టాక్స్ 3.5% నుంచి 7% మేరకు పెరగనుంది. స్వల్ప దూరాలకి 10% వరకు కూడా పెరగనున్నాయి.

-ఎంఎస్ఎంఈల కోసం ప్రక్షాళన చేసిన రుణ గ్యారంటీ స్కీమ్ అమలు జరపనున్నారు. రూ.1 కోటి వరకు రుణాలపై వార్షిక గ్యారంటీ ఫీజు 0.37 శాతం మేరకు తగ్గనుంది. గ్యారంటీకి అర్హత గల రుణాల పరిమితిని రూ.2 కోట్ల నుంచి రూ.5 కోట్లకు పెంచనున్నారు.

- వ్యాపారులు తమ యూపీఐ లావాదేవీలపై 1.1 శాతం మేరకు ఇంటరాపబుల్ చార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఇతర యూపీఐ చెల్లింపులకు ఎలాంటి రుసుము ఉండదు.

-ప్రభుత్వేతర వేతన జీవుల లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌పై పన్ను మినహాయింపు పరిమితి? రూ.3 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెరగనుంది.

- ప్రాణరక్షణకు ఉపయోగించే కొన్ని ఔషధాల ధరలు 12 శాతం వరకు పెరగనున్నాయి. వాటిలో ఇన్ఫెక్షన్ నిరోధక, కార్డియాక్ ఔషధాలతో పాటు నొప్పి నివారణ మందులు కూడా ఉన్నాయి.

- యూలిప్స్ మినహా రూ.5 లక్షలకు పైబడి వార్షిక ప్రీమియం ఉన్న పాలసీలపై ఇక నుంచి పన్ను విధించనున్నారు.

-సీనియర్ సిటిజన్స్ సేవింగ్ స్కీమ్‌లో గరిష్ఠ డిపాజిట్ పరిమితి రూ.30 లక్షలకు; నెలవారీ ఆదాయ పథకాల్లో పెట్టుబడి పరిమితి సింగిల్ అకౌంట్‌పై రూ.9 లక్షలకు, జాయింట్ అకౌంట్‌పై రూ.15 లక్షలకు పెరగనుంది.

-వేతన జీవులకు కొత్త ఆదాయ పన్ను డీఫాల్ట్‌గా వర్తిస్తుంది.

- బీఎస్-6 ప్రమాణాల కారణంగా వాహనాల ధరలు పెరగనున్నాయి.

సనత్ నగర్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై మంత్రి తలసాని సమీక్ష

హైదరాబాద్ ఏప్రిల్ 1 (ఎస్ ప్రెస్ న్యూస్);సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పను అంజి, , లు సకాలంలో పూర్తయ్యే విధంగా పర్యవేక్షించాలని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం మాసాబ్ ట్యాంక్ లోని తన కార్యాలయంలో, వాటర్ వర్క్స్, , ఎలెక్ట్రికల్, టౌన్ ప్లానింగ్, హార్టికల్చర్ తదితర శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆయా శాఖల అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ పరిపాలన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, వాటర్ వర్క్స్ ఓఆ దాన కిషోర్, కమిషనర్ లోకేష్ కుమార్, రఘుమారెడ్డి, జియా ఉద్దిన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సనత్ నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం ద్వారా ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ పరిధిలో అనేక ప్రధాన, అంతర్గాట్ రోడ్లను అభివృద్ధి చేసి వాహనదారుల ఇబ్బందులను తొలగించడం జరిగిందని తెలిపారు. సనత్ నగర్ లోని ఇండస్ట్రియల్ ప్రాంతం నుండి బాల నగర్ చౌరస్తా వరకు అండర్ పాస్ నిర్మాణం, ఫతే నగర్ ఫ్లై ఓవర్ విస్తరణ పనుల కోసం ఊఓఆం నుండి 100 కోట్ల రూపాయల ను మంజూరు చేసినందుకు మున్సిపల్ శాఖ మంత్రి శ్రీ కల్వకుంట్ల తారక రామారావు కు మంత్రి శ్రీనివాస్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ పనులను చేపట్టడానికి స్థల సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఫతే నగర్ ఫ్లై ఓవర్ విస్తరణ, క్రింద స్థల సేకరణ చేపట్టి రోడ్డు విస్తరణ చేయడం వలన ఆ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య భారీగా తగ్గుతుందని వివరించారు. అదేవిధంగా రాణిగంజ్ రైల్వే బ్రిడ్జి విస్తరణ పనులను కూడా త్వరితగతిన చేపట్టే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాంగోపాల్ పేట డివిజన్ పాన్ బజార్ లో మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ప్రతిపాదనలను రూపొందించా లని ఆదేశించారు. సనత్ నగర్ లోని ఐఒఐ పార్క్ అభివృద్ధి పనుల కోసం 2.41 కోట్ల రూపాయలు మంజూరైనాయని, పార్క్ లోని లేక్ ను అభివృద్ధి చేయడం, మెడిటేషన్ సెంటర్ ఏర్పాటు, వాకింగ్ ట్రాక్ ల నిర్మాణం, టాయిలెట్స్ నిర్మాణం, ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు వంటి పనులను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇవన్నీ చేపట్టేందుకు అదనంగా మరో 2.50 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని, అూఖీ నిధులతో చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ పరిపాలన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ ను మంత్రి ఆదేశించారు. సనత్ నగర్ లో అత్యధికంగా 55 పార్క్ లు ఉన్నాయని, వాటిని అభివృద్ధి చేసేందుకు గాను వచ్చే హరితహారం కార్యక్రమానికి ఇప్పటి నుండే ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఃఐ గూడ పార్క్ కు వచ్చే వారికోసం టాయిలెట్స్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శిథిలావస్థకు చేరుకున్న ఃఐ గూడ వార్డ్ ఆఫీస్ స్థానంలో నూతన భవనం నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్ల త్రవ్వకాలు జరిపే సమయంలో డ్రైనేజీ, వాటర్ పైప్ లైన్ లు ధ్వంసమై ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. అలా జరగకుండా వాటర్ వర్క్స్ అధికారులు సమన్వయంతో వ్యవహరించి పనులు చేపట్టాలని చెప్పారు. బేగంపేట, పికెట్ నాలా అభివృద్ధి పనులను వర్షాకాలం లోగా పూర్తి చేసే విధంగా పనులను మరింత వేగవంతం చేయాలని, తద్వారా వచ్చే వర్షాకాలంలో వరదముంపు సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజల నీటి అవసరాలను తీర్చడం కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన బోర్ వెల్స్ మరమ్మతులు వచ్చినప్పుడు సకాలంలో చేయకపోవడంతో నిరుపయోగంగా ఉంటున్నాయని, పిర్యాదులు వచ్చిన వెంటనే మరమ్మతులు జరిగే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అల్లా ఉద్దిన్ కోటి లో ప్రమాదకరంగా ఉన్న హై టెన్షన్ విద్యుత్ లైన్ స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఆ లైన్ ను తొలగించి అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ వేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలో అనేక చోట్ల విద్యుత్ వైర్లు క్రిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయని, వాటిని తొలగించి బంచ్ కేబుల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అదేవిధంగా ఇనుప స్తంభాల తో వర్షాకాలంలో విద్యుత్ షాక్ కు గురవుతున్నారని, వాటి స్థానంలో సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా నివారించాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితులలో ప్రభుత్వ పాఠశాలలకు బిల్లులు చెల్లించాలనే కారణంతో విద్యుత్ సరఫరా నిలిపివేయవద్దని స్పష్టం చేశారు. అదేవిధంగా కాలనీలు, బస్తీలలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లకు పెన్సింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమ్మర్ ప్రారంభమైనందున అమీర్ పేట లోని ఆఐ రోడ్డులో గల స్విమ్మింగ్ పూల్, సికింద్రాబాద్ లోని గురుమూర్తి స్విమ్మింగ్ పూల్ లను అవసరమైన మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. గ్రేవ్ యార్డ్ ను ఎంతో అద్భుతంగ అభివృద్ధి చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై ప్రతిపాదనలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. వారం రోజులలో గ్రేవ్ యార్డ్ ను సందర్శించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ లు రవి కిరణ్, శ్రీనివాస్ రెడ్డి, ఆఅ లు మోహన్ రెడ్డి, ముకుంద రెడ్డి, ఇఇ లు ఇందిర, ఎలెక్ట్రికల్ ఆఇ శ్రీధర్, సుదర్శన్, వాటర్ వర్క్స్ ఉఓ లు హరి శంకర్, రమణారెడ్డి, హార్టికల్చర్ ఆఅ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభావ శక్తిమంతులు సాహితీవేత్తలు, కవులు : మంత్రి గంగుల

కరీంనగర్, ఏప్రిల్ 1: సమాజాన్ని ప్రభావితం చేయగల శక్తిమంతులు సాహితివేత్తలు, కవులని రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖా మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద పురస్కారం అందుకున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రముఖ కవి, రచయిత, విశ్లేషకులు వారాల ఆనంద్ కు జిల్లా యంత్రాంగంతరఫున కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన పౌర సన్మానంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహితను శాలువాతో సన్మానించారు.

మంత్రి మాట్లాడుతూ కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం పొందడం ద్వారా కరీంనగర్ జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో నిలిపినందుకు గర్వకారణంగా ఉందని ఆయనను కొనియాడారు. మూల రచయిత యొక్క కవితాత్మను, భావాలను పాఠకుల మనస్సుకు హత్తుకునేలా చేరవేశారని తెలిపారు. కరీంనగర్ ముద్దుబిడ్డ దేశ ప్రధాని పీవీ నరసింహారావు కూడా కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద పురస్కారం పొందారని,ఆ వారసత్వాన్ని ఆనంద్ కొనసాగించడం గర్వంగా ఉందని కొనియాడారు.

కరీంనగర్ సాహిత్యానికి ఒక వేదిక ఏర్పాటు చేసే ఆలోచనతో ఉన్నామని, దానిలో భాగంగా త్వరలోనే భూమి పూజ చేసి సాహితీ మందిరం నిర్మించి కవులను సత్కరించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, కరీంనగర్ నగర మేయర్ సునీల్ రావు, అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్, జి వి శ్యాంప్రసాద్ లాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, సాహితీగౌతమి కార్యనిర్వాహక అధ్యక్ష, కార్యదర్శులు గాజుల రవీందర్, నంది శ్రీనివాస్, ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ కల్వకుంట రామకృష్ణ, ప్రముఖ తమిళ కవి వీర రాఘవన్ , కవులు, సాహితివేతలు తదితరులు పాల్గొన్నారు.

నేటి కందం- నేటికి అందం

చెల్లం చెడ వందనములు
పుల్లట్లు గ రచనల నగు పూజ్యపు లకునున్
పిల్లల పుస్తక దినమున
నుల్లము కుల్లై నెడి లోక సుఖ్యాపాములారా!!

(ఏప్రిల్ 2 ప్రపంచ పిల్లల పుస్తక దినోత్సవం...)

-రాధశ్రీ

సెల్:9494481210

సామాజిక పరివర్తన కేంద్ర బిందువుగా విద్య?!

గత 75-ఏండ్లుగా ఐక్యరాజ్యసమితి ముఖ్యశాఖగా యునిస్కో (యునైటెడ్ నేషన్స్ ఎడ్యుకేషన్, సైంటిఫిక్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్) అంతర్జాతీయ సంస్థ ప్రపంచవ్యాప్తంగా విద్య సంస్కరణలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నది. మానవ హక్కుల పరిరక్షణ, ప్రపంచ శాంతి, అసమానతలు లేని సుస్థిరాభివృద్ధి లాంటివి విద్యతోనే సుసాధ్యం అవుతాయని భావించి 2019లో యునెస్కో స్థాపించిన 'ఇంటర్నేషనల్ కమీషన్ ఆన్ ది ఫ్యూచర్స్ ఆఫ్ ఎడ్యుకేషన్' కమిటీ రెండేళ్ల పాటు సుదీర్ఘ అధ్యయనం చేసి 'విద్య ఒక నూతన సామాజిక ఒప్పందం (ఏ న్యూ సోషియల్ కాంట్రాక్ట్ ఫర్ ఎడ్యుకేషన్)' పేరుతో నివేదికను ఇటీవల విడుదల చేసింది. ఈ నివేదిక తయారీలో దాదాపు ఒక మిలియన్ పౌరులు, పలు దేశాల ప్రభుత్వాలు, సంస్థలు, సంఘాలు, పౌరసమాజాల అభిప్రాయాలను సేకరించి విశ్లేషించారు. భవిష్యత్తు తరాలకు జరుగబోయే సామాజిక అన్యాయాలకు సరైన సమాధానాలను విద్య మాత్రమే ఇవ్వగలదని, 'విద్య సమాజ సర్వరోగ నివారిణి' అని నివేదిక అభిప్రాయపడింది.

విద్య ఓ సామాజిక ఒప్పందం:

నేడు ప్రపంచ మానవాళితో పాటు భూగ్రహానికి కూడా ప్రమాదం పొంచి ఉంది. కరోనా మహమ్మారి మన బలహీనతలను, పరస్పర అనుసంధానాల పరిమితులను బహిర్గత పరిచింది. కరోనా అకాలంలో విశ్వవ్యాప్తంగా 1.6 బిలియన్ల విద్యార్థులు బడులకు దూరమైనారు. గత చరిత్ర గుణపాఠాల పునాదులుగా భవిష్యత్ విద్యావిధానాలను సత్వరమే మార్చుకుంటూ ముందడుగు వేయాలి. ఇప్పటి వరకు నెరవేరని వాగ్దానాలను సాకారం చేసుకుంటూ పిల్లలు, యువత, పెద్దలకు జీవితకాలం విద్య అందుబాటులో ఉండేలా, సుస్థిరాభివృద్ధి దిశగా మానవాళి సమన్వయంతో సాగాలి. నేడు నెలకొన్న అన్యాయాలకు సరైన సత్వర మరమ్మత్తులు చేస్తూ భవిష్యత్ తరాల నిర్మాణం జరగేలా 'విద్య ఒక సామాజిక ఒప్పందం'గా రూపాంతరం చెందాలని యునెస్కో నివేదిక ప్రధానంగా విశ్లేషించింది.

విద్యయే అంతర్జాతీయ విహంగ వాహనం:

ప్రపంచం నేడు అతి ముఖ్య మలుపున నిలబడింది. డిజిటల్ యుగం భూమిని కుగ్రామంగా మార్చేసింది. దేశ సరిహద్దులు గీతలు/కంచెలుగానే మిగిలి పోతున్నాయి. విద్య అంతర్జాతీయ విహంగ వాహనం అయ్యింది. మానవ సమాజంతో పాటు భూగ్రహం కూడా సంక్షోభపు అంచున నిలబడింది. మానవాళి ఆనాదిగా పలు సమస్యలతో సంసారాలు చేస్తున్నారు. మన విద్యా విధానం ఈ ప్రధాన సమస్యలకు నేటికి పూర్తిగా సమాధానాలు చూపలేక పోయింది. వర్తమాన, భవిష్యత్తు తరాల సుఖజీవన బాధ్యత మనందరి మీద ఉంది. సమస్యల సాధనలో మానవ అపార శక్తి, వనరులు పరిపూర్ణంగా వినియోగపడడం లేదు. 2050 నాటికి మానవాళి శాంతియుత జీవనానికి నూతన విద్య మార్గదర్శనం చేయాలి. మానవ సమాజ పరివర్తనానికి విద్య ప్రధాన సామాజిక ఒప్పంద సాధనం కావాలి. సామాజిక న్యాయం, పరస్పర మర్యాద, మానవ గౌరవం, సాంస్కృతిక వైవిధ్య విలక్షణతలతో పాటు వివక్ష లేని సమాజ స్థాపనకు విద్య ఒక సామాజిక ఒప్పందంగా ఉపకరించాలి. నీతి పరిరక్షణ, మానవాళి అన్యోన్యత, సంఘీభావాలను విద్య సృజించాలి. అందరం కలిసి భూమిని నందనవనంగా మార్చగలిగే శక్తియుక్తులను విద్య అందించాలి. గురువులు సమాజ మేధో నిర్మాతలుగా విజ్ఞానం, వివేకం, ఆవిష్కరణ, సుస్థిరాభివృద్ధి మార్గాలను చూపిస్తూ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, పర్యావరణ న్యాయాలను అందించాలి.

జీవితకాలపు నాణ్యమైన విద్య హక్కు కావాలి:

'మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన (యూనివర్సల్ డిక్లరేషన్ ఆన్ హుమన్ రైట్స్)'లోని ఆర్టికిల్-26 ప్రకారం అందరికి 'విద్య హక్కు' కల్పించబడిందని గుర్తు చేసిన నివేదిక నేడు 'జీవితకాలపు నాణ్యమైన విద్య హక్కు' కావాలని, విద్య ఒక సామాజిక ఒప్పందంగా అన్ని సమస్యలకు పరిష్కారాలు చూపేలా ఉండాలని భావించింది. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని సమాచార, సంస్కృతి, వైజ్ఞానికశాస్త్ర హక్కులతో కూడిన నవ్య విద్యావిధానం కావాలని కాంక్షిస్తున్నది. ప్రజా ప్రయత్నం, క్షేమ సమాజ స్థాపనకు విద్య బలోపేతం కావాలి. సామాజిక ఆర్థిక అసమానతలు, వాతావరణ మార్పులు, జీవవైవిధ్య విధ్వంసం లాంటివి ఇలాగే కొనసాగితే ప్రాణికోటితో పాటు ధరణి మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని గమనిస్తూ నాణ్యమైన విద్య అందేలా సమూల మార్పులకు శ్రీకారం చుట్టాలి. ఏ ఆధునిక పోకడ శాశ్వతం కాదని (నో ట్రెండ్ ఈజ్ ఫైనల్), మార్పు అనివార్యమని తలచి విద్యావిధానాలను సత్యమనంగా మార్చుకోవాలి. కార్బన్ ఉద్గారాలను తగ్గించుకుంటూ హరిత ఆర్థిక విధానాలను నేర్చుకోవాలి. వివక్ష, అన్యాయ అరాచకాలు లేని భూవాతావరణాలను నెలకొల్పాలి. నేటి అత్యాధునిక డిజిటల్ విప్లవాలను సుస్థిర మార్పుల దిశగా వినియోగించుకోగలిగే విద్య కావాలి. సమస్త మానవాళికి ఆర్థిక, సామాజిక భద్రత కల్పించగలిగే నాణ్యమైన విద్యను ప్రోత్సహించాలి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, విజ్ఞానం, ప్రపంచాల మధ్య అవినాభావ సంబంధాలు, వినూత్న ఆలోచనలను ఇవ్వగలిగే సామాజిక ఒప్పందంగా విద్య రూపాంతరం చెందాలి.

సామాజిక పరివర్తనకు విద్య కేంద్ర బింధువు:

సమన్వయం, సహకారం, సంఘీభావం అనబడే సూత్రాలకు బోధనాశాస్త్రం కట్టుబడి ఉండాలి. పక్షపాతం, హాని, విభజన భావాలను పాతరేయాలి. పాఠ్యాంశాల్లో పర్యావరణ సంబంధమైన, అంతర్ సాంస్కృతిక, బహుశాఖల (మల్టీడిసిప్లినరీ) విద్యాంశాలకు ప్రాధాన్యం కల్పించాలి. సామాజిక, విద్యా పరివర్తనాల బోధనలకు ఉపాధ్యాయున్ని కేంద్ర బిందువును చేయాలి. అసమానతలను పాతరేస్తూ అన్ని వర్గాల ప్రజలకు సహకారం, సమన్వయం, సమన్యాయం, సుస్థిరాభివృద్ధి, సమాన అవకాశాలను అందించే కేంద్రాలుగా విద్యాసంస్థలు నిలబడాలి. విద్య జీవితకాలం సన్మార్గంలో నడిపించగలిగే ఉత్తమ సాధనం కావాలి. కాలానుగుణంగా పరిశోధనలు, ఆవిష్కరణలు కొనసాగాలి. ప్రపంచ సంఘీభావం, అంతర్జాతీయ సమన్వయాలను బలపరిచే విద్య కావాలి. నూతన సామాజిక ఒప్పందమైన విద్యను అన్ని విశ్వవిద్యాలయాలు , ఉన్నత విద్యాసంస్థలు చురుకుగా బోధించే బాధ్యతను తీసుకోవాలి. భవిష్యత్ అవసరాలకు తగిన విద్యను బలోపేతం చేయడంలో పిల్లలు, యువత, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, పరిశోధకులు, క్రియాశీలురు, ఉద్యోగులు, సాంస్కృతిక మత పెద్దలు, పౌరసమాజాలు తమ వంతు కర్తవ్యాలను నిర్వహించాలి. యునిస్కో నివేదికను ఆచరణలో పెడుతూ, మన రాబోయే తరాల భవిష్యత్తును కొత్త కోణంలో ఆవిష్కరించగల సామాజిక ఒప్పందంగా నాణ్యమైన విద్యను మార్చుకుంటూనే, విభేదాలు, విధ్వంసాలు, కాలుష్యాలు, అసమానతలు, అవిద్య లేని మానవాళిని నిర్మించుకుందాం, సమసమాజ స్థాపనకు సుస్థిర అడుగులు వేద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

బీఆర్ఎస్, కేజ్రీవాల్‌పై ఉన్నట్టుండి బాంబ్ పేల్చిన సుఖేశ్..

-బీఆర్ఎస్ ఆఫీసులో రూ.75 కోట్ల గుట్టు విప్పడంతో...! కేజ్రీవాల్, బీఆర్ఎస్‌పై ఆరోపణలతో కూడిన లేఖను తన లాయర్ ద్వారా బయట పెట్టిన సుఖేశ్

న్యూఢిల్లీ ఏప్రిల్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్): భారత్ రాష్ట్ర సమితి ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై సుఖేశ్ చంద్రశేఖర్ బాంబు పేల్చాడు. కేజ్రీవాల్ తరపున 2020లో బీఆర్ఎస్ ఆఫీసులో రూ.75 కోట్లు ఇచ్చానని వెల్లడించాడు. ఈ ఆపరేషన్ కోడ్ వర్డ్ 15 కిలోల నెయ్యి అని సుఖేశ్ చంద్రశేఖర్ తెలిపాడు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక వ్యక్తికే ఈ మొత్తాన్ని అందజేశానన్నాడు. కేజ్రీవాల్‌తో జరిపిన వాట్సాప్, టెలీగ్రాఫ్ చాట్‌లు 700 పేజీలు తన వద్ద ఉన్నాయని చెప్పాడు. సిబిఐఈడీకేసులనుంచి విముక్తి కలిగిస్తానంటూ పలువురి వ్యాపారవేత్తల్ని మోసం చేసిన కేసులో సుఖేశ్ చంద్రశేఖర్ తీహార్ జైల్లో ఉన్నాడు. కేజ్రీవాల్, బీఆర్ఎస్ పై ఆరోపణలతో కూడిన లేఖను తన లాయర్ అనంత్ మాలిక్ ద్వారా సుఖేశ్ బయట పెట్టాడు. కేజ్రీవాల్ ఆదేశాల మేరకు హైదరాబాద్‌లోని భారత్ రాష్ట్ర సమితి కార్యాలయంలో రూ.75 కోట్లు అందజేసినట్లు లేఖలో వెల్లడించాడు. బీఆర్ఎస్ కార్యాలయం లోపల పార్క్ చేసిన రేంజ్ రోవర్‌లో ఉన్న 'ఏపి' అనే వ్యక్తికి రూ.75 కోట్లు అందించినట్లు లేఖలో పేర్కొన్నాడు. 'ఏపి' కూర్చున్న రేంజ్ రోవర్ కారు నెంబర్ 6060గా లేఖలో పేర్కొన్నాడు. కేజ్రీవాల్‌ను త్వరలో తీహార్ క్లబ్‌కు ఆహ్వానిస్తానంటూ ఇటీవల కోర్టులో హాజరైనప్పుడు సుఖేశ్ చంద్రశేఖర్ విలేకరులతో చెప్పాడు. సుఖేశ్ చంద్రశేఖర్ లేఖ రాజధాని ఢిల్లీతో పాటు తెలంగాణలో సంచలనం రేపుతోంది. రూ.200 కోట్ల హవాలా కేసులో సుఖేశ్ చంద్రశేఖర్ నిందితుడు. వందల కోట్ల రూపాయల మోసాలకు పాల్పడి జైలు ఊసలు లెక్కిస్తున్నాడు. జైలు బయట ఎంత విలాసవంతంగా బతికాడో.. జైల్లో కూడా అదే అనుసరించాడు. అకస్మాత్తుగా అతడి జైలు గదిని తనిఖీ చేసిన అధికారులు అక్కడ దొరికిన ఖరీదైన వస్తువులను చూసి విస్మయానికి గురయ్యారు. ఎందుకంటే అతడు వాడే బ్రాండెడ్ గుస్సీ చెప్పుల విలువ రూ.లక్షన్నర కాగా, అతడి 3 జీన్స్ ప్యాంట్ల విలువ రూ.80 వేలు.

ప్రధాని మోదీ చేపట్టిన సంక్షేమ పథకాలను చివరి లబ్ధిదారుడి వరకు తీసుకెళ్లాలని

పీఆర్ఐ ప్రతినిధులను కోరిన కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:కేంద్ర సైన్స్ ఉ టెక్నాలజీ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత); ఎర్త్ సైన్సెస్ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత);ఎంఓఎస్ పిఎంఓ, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ మరియు స్పేస్ డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ రోజు పీఆర్ఐ ప్రతినిధులను ప్రధాని మోదీ చేపట్టిన సంక్షేమ పథకాలను చివరి లబ్ధిదారుడి వరకు తీసుకెళ్లాలని కోరారు.

ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహా జిల్లాకు చెందిన పంచాయతీ రాజ్ సంస్థల ప్రతినిధుల సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ..అట్టడుగు ప్రజలతో నేరుగా టచ్‌లో ఉన్నందున వారు ప్రధాని మోదీ చేపట్టిన ప్రజాకేంద్రీకృత కార్యక్రమాలు మరియు కార్యక్రమాలకు అత్యంత ముఖ్యమైన దూతలు కాగలరని అన్నారు. మోదీ హయాంలో పంచాయతీలు నిరంతరం సాధికారత పొందుతున్నాయని చెప్పారు.

ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన పిఆర్ఐలకు సమాజంలోని అట్టడుగు వర్గాలలో ఎవరు అత్యంత అవసరం ఉన్నారో తెలుసుకుని ఎలాంటి ఓటు బ్యాంకును పరిగణనలోకి తీసుకోకుండా ప్రయోజనాలు వారికి చేరేలా చూడాలని మంత్రి సూచించారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ మోదీ వ్యాఖ్యలను ఉటంకిస్తూ "దేశం 100 శాతం మంది లబ్ధిదారులను కవర్ చేయడానికి ఈ సంకల్పం చేసింది. పథకాలకు 100 శాతం కవరేజీ వస్తే బుజ్జగింపు రాజకీయాలకు తెరపడుతుంది." అని తెలిపారు.

అట్టడుగు స్థాయి ప్రజాస్వామ్యానికి మోదీ ప్రతీక అని, తాను అట్టడుగు స్థాయి నుంచి ఎదిగినందున వారసత్వ రాజకీయాల నుంచి విముక్తి కల్పించారని డాక్టర్ జితేంద్ర సింగ్ ఉద్ఘాటించారు. పీఆర్ఐ ప్రతినిధుల విచక్షణతో కేంద్ర నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పంచాయతీరాజ్ సంస్థలను బలోపేతం చేయాలని, అధికారాలను వికేంద్రీకరించాలని ఆయన స్పష్టం చేశారు.

70 ఏళ్ల తర్వాత తొలిసారిగా జమ్మూ కశ్మీర్ జిల్లా అభివృద్ధి మండలి (డీడీసీ) ఎన్నికలు ఆయన జోక్యం వల్లనే జరిగాయని.. పంచాయతీరాజ్ సంస్థలు, అట్టడుగు స్థాయి ప్రజాస్వామ్యంపై ప్రధానికి ఉన్న విశ్వాసం తద్వారా స్పష్టమవుతోందని మంత్రి పేర్కొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలను సమయానుకూలంగా పూర్తి చేయవలసిన అవసరాన్ని డాక్టర్ జితేంద్ర సింగ్ నొక్కి చెప్పారు. ఎటువంటి నాణ్యతతో రాజీపడకుండా ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయడానికి కొత్త సాంకేతికతలు మరియు ఆవిష్కరణలను అనుసరించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు.

2014 మేలో మోదీ బాధ్యతలు స్వీకరించినప్పుడు దేశ జనాభాలో దాదాపు సగం మందికి మరుగుదొడ్లు, గృహాలు, అందుబాటులో టీకాలు, విద్యుత్ కనెక్షన్లు, బ్యాంకు ఖాతాలు లేవని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. 'సబ్‌కా ప్రయాస్'తో గత 8 ఏళ్లలో కేంద్రం అనేక పథకాలను 100% సంతృప్తతకు చేరువ చేసిందని ఆయన అన్నారు. రాబోయే 25 సంవత్సరాల అమృత్ కాల్‌లో భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా మార్చాలన్న సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు.

అట్టడుగు స్థాయి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి పీఆర్ఐ ప్రతినిధుల కృషిని డాక్టర్ జితేంద్ర సింగ్ అభినందించారు.గ్రామీణ భారతంలో ప్రభుత్వ పథకాలను విస్తృతంగా వినియోగించుకోవాలని తద్వారా అందరికి ఆ పథకాలు అందాలన్న ప్రధాని నరేంద్ర మోదీ పిలుపును వారు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని ఆయన పీఆర్ఐలకు సూచించారు. కేంద్ర పథకాలకు నిధుల కొరత ఉండదని మోదీ ప్రభుత్వం పలు సందర్భాల్లో పునరుద్ఘాటిస్తోందన్నారు.

శ్రీశ్రీశ్రీ శివకుమార స్వామి జయంతి సందర్భంగా ఆయనకు ప్రధానమంత్రి నివాళి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:శ్రీశ్రీశ్రీ శివకుమార స్వామి జయంతి ప్రత్యేక సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు.ఈ మేరకు ఒక ట్వీట్ ద్వారా పంపిన సందేశంలో:

"ఆయన జయంతి కార్యక్రమం ప్రత్యేక సందర్భంలో పూజనీయులైన డాక్టర్ శ్రీశ్రీశ్రీ శివకుమార స్వామిగారికి నా శిరసాభివందనాలు. కోట్లాది ప్రజల హృదయాల్లో ఆయన స్ఫూర్తినింపి చైతన్యపరిచారు. సమాజ సేవ, సంక్షేమంతోపాటు ప్రజలకు సాధికారత కల్పనకు ఆయన సదా ప్రాధాన్యమిచ్చారు. స్వామిగారి ఆశయ సాధనకు మేం శక్తివంచన లేకుండా నిరంతరం కృషి చేస్తాం'' అని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

యూనిటీ కప్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ 2023

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:భారత ప్రభుత్వ ప్రాయోజిత ఫిట్ ఇండియా ఉద్యమంలో భాగంగా సంఘటిత భావాన్ని ప్రోత్సహించేందుకు హెచ్‌యుడిసిఒ, ఎన్‌బిసిసిలు సంయుక్తంగా కొత్త ఢిల్లీలోని సిరి ఫోర్ట్స్ సముదాయంలో 01 ఏప్రిల్ 2023న యూనిటీ కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించాయి.

ఎంఒహెచ్‌యుఎ, సిపిడబ్ల్యుడి, ఎన్‌బిసిసి ఉ హెచ్‌యుడిసిఒల నుంచి వచ్చిన వెగా టీమ్‌ల మధ్య ప్రారంభమైన ఈ టోర్నమెంట్‌ను ఎంఒహెచ్‌యుఎ కార్యదర్శి శ్రీ మనోజ్ జోషి ప్రారంభించారు. ఎంఒహెచ్‌యుఎ ఉ సిపిడబ్ల్యుడిల మధ్య జరిగిన ప్రారంభ మ్యాచ్‌తో ఉత్తేజకరమైన సిరీస్ ప్రారంభమైంది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో ఎంఒహెచ్‌యుఎ 20 పరుగులతో ఎన్‌బిసిసిపై ఫైనల్ లో విజయాన్ని సాధించింది. ఎంఒహెచ్‌యుఎ బృందం తరఫున ఎస్‌హెచ్. మనోజ్ జోషీ గెలుచుకున్న ట్రోఫీని అందుకున్నారు.

ఆట పూర్తి అయిన తర్వాత మ్యాన్ ఆఫ్ మ్యాచ్ అవార్డును ఎంఒహెచ్‌యుఎ కు చెందిన ఎస్‌హెచ్ మణీందర్ కు ప్రదానం చేశారు.

మంత్రిత్వ శాఖ, ఇందులో పాల్గొన్న పిఎస్‌యుల తరుఫున వచ్చిన అధికారులు సిబ్బంది తమతమ టీంలు ఒకరితో ఒకరు అత్యంత ఉత్సాహంతో సంఘటిత స్ఫూర్తితో పోటీ పడి ఆడటాన్ని చూసి ఎంతో ఆనందించారు. వారి కరతాళధ్వనులు, కేకలతో సిరీ ఫోర్ట్ స్పోర్ట్స్ కాంప్లిక్స్ దద్దరిల్లింది. తమ టీం సభ్యులకు ఉత్సహాన్ని, స్ఫూర్తిని ఇచ్చేందుకు ఆయా పిఎస్‌యులకు చెందిన సిఎండిలు కూడా ఈ మ్యాచ్‌లను వీక్షించేందుకు విచ్చేశారు.

రక్షణ ఎగుమతులలో కొత్త రికార్డు నమోదుపై ప్రధాని ప్రశంస

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1: భారత రక్షణ ఎగుమతులు 2022-2023 ఆర్థిక సంవత్సరంలో ఎన్నడూలేని రీతిలో రూ. 15,920 కోట్ల గరిష్ఠ స్థాయికి చేరి కొత్త రికార్డు నమోదు కావడాన్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రశంసించారు.

దీనిపై రక్షణశాఖ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ప్రకటనకు స్పందనగా ఒక ట్వీట్ ద్వారా పంపిన సందేశంలో:

"ఇదెంతో అద్భుతం! భారత్‌లో తయారీ (మేక్ ఇన్ ఇండియా) కార్యక్రమ విజయంలో భారతదేశ ప్రతిభ, ఉత్సాహాలకు నిదర్శనం. ఈ రంగంలో సంస్కరణలు కొన్నేళ్లుగా సత్ఫలితాస్తున్నాయని కూడా ఈ వాస్తవం రుజువు చేస్తోంది. భారతదేశాన్ని రక్షణ ఉత్పత్తుల కూడలిగా మార్చే కృషికి చేయూతను మా ప్రభుత్వం సదా కొనసాగిస్తుంది" అని ప్రధాని పేర్కొన్నారు.

వెండి చోరీ కేసులో ఇంటి దొంగలు అరెస్టు - సొత్తు మొత్తం రికవరీ



అమరావతి, ఏప్రిల్ 1:కర్నూలు తాలుకా పోలీసు స్టేషన్ లో 105 కిలోల వెండి చోరీ కేసులో మహిళా హెడ్ కానిస్టేబుల్ అమరావతి, కానిస్టేబుల్ రమణ బాబులను శనివారం అరెస్టు పోలీసుల అరెస్టు చేశారు. ఈ కేసులో నిందితులకు సహకరించిన భరత్ సింహా, విజయ భాస్కర్ లను కూడా అరెస్టు చేసి కటకటాలకు తరలించారు. నిందితుల వద్ద నుంచి రూ. 10 లక్షల నగదు, 81.52 కేజిల వెండి సీజ్ చేసినట్లు జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ వెల్లడించారు. ఈ కేసు పై ప్రత్యేక దృష్టిని సారించి డిఎస్పీ స్థాయి అధికారితో దర్యాప్తు చేయించడంతో 48 గంటల్లో చేదించగలిగామని ఎస్పీ వెల్లడించారు. ఏ స్థాయి అధికారి అయిన శాఖ పరంగా క్రమశిక్షణ ఉల్లంఘనలకు పాల్పడితే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కర్నూలు ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సిద్ధార్థ కౌశల్ మీడియాతో మాట్లాడుతూ, ఈ కేసులో మహిళ కానిస్టేబుల్ అమరావతి, ఆమె భర్త, బావమరిది, కానిస్టేబుల్ రమణ బాబు నలుగురు పక్క ప్లాన్తో స్టేషన్లో భద్రపరిచిన సొత్తును దొంగలించారన్నారు. వీరినిహార్డ్ క్రిమినల్ విచారణ చేయడంతో విషయం బయటపడిందన్నారు. క్రమశిక్షణ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కేసు పూర్వాపరాలు

27 జనవరి 2021 తేదీన అప్పటి సీఐ విక్రమ్ సింహా, పోలీస్ స్టాఫ్ తో పంచలింగాల చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనికీ చేస్తుండగా తమిళ నాడు రాష్ట్రం , సేలం టౌన్ కి చెందిన సంధన్ భారతి గోవింద రాజ్ వెళ్తున్న అతన్ని వాహనాన్ని ఆపి చెక్ చేయగా , అతని వద్ద ఎలాంటి ఆదారాలు, బిల్స్ లేకుండా రూ. 2,05,000 నగదు, 105 కేజి ల వెండి వస్తువులు తనిఖీలలో దొరికాయి, విక్రమ్ సిహ్మ సీఐ పోలీస్ ప్రొసీడింగ్ ద్వారా వాటిని సీజ్ చేసి , ఆ సొమ్ముని భద్ర పరుచుటకు అప్పటి పోలీస్ స్టేషన్ రైటర్ రమణ బాబు కి అప్పగించారు. దాని మీద చర్య తీసుకొనుటకు వాణిజ్య పనుల శాఖకు లేక రాయగా, వారు వెండి వస్తువులకు సంబంధించిన బిల్స్ ని వేరిఫై చేసి, రూ. 35 లక్షలు పెనాల్టీ వేశారు. దీంతో బాధితులు పెనాల్టి చెల్లించేందుకు తన వద్ద సొమ్ము లేకపోవడంతో వెండి తీసుకునేందుకు ఆలస్యం చేశాడు.

ఈ లోపు ఆ సొమ్మును తమ ఆదీనంలో ఉంచుకున్న అప్పటి రైటర్ రమణ బాబు , వెండి వస్తువులను , పోలీస్ స్టేషన్ ఫస్ట్ ఫ్లోర్ లోని పోలీస్ స్టాఫ్ రెస్ట్ రూమ్ కి ప్రక్కన ఉన్న ప్రాపర్టీ రూమ్ లో భద్రపరిచారు. రూ. 2,05 లక్షల నగదును పై అధికారులకు తెలియకుండా స్వంత ఖర్చులకి వాడుకున్నారు. అనంతరం కర్నూల్ తాలూకా పోలీస్ స్టేషన్ నుండి బదిలీ అయ్యాక, సదరు డబ్బు ను, తరువాత రైటర్ గా పని చేసిన అమరావతి కి ఇచ్చి , ఆ తరువాత పోలీస్ స్టేషన్ లో భద్రపరిచిన వెండి వస్తువులను చూపించి , కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ వారు ఎక్కువ ఫైన్ వేయడంతో ఆ సొమ్ము యజమాని గోవింద రాజ్ సొమ్ముని రిలీజ్ చేసుకొనుటకు ఆశక్తి చూపించడం లేదని వెల్లడించాడు.. దీంతో మహిళా హెడ్ కానిస్టేబుల్ అమరావతి వెంటనే గోవింద రాజ్ కి ఫోన్ చేసి అతనికి నిజంగానే సొమ్ముని రిలీజ్ చేసుకొనుటకు ఇబ్బంది పడుతున్నదని గ్రహించింది.

చోరీ జరిగింది ఎలా

ఆ తర్వాత ఎలాగైనా ఆ సొమ్ముని దొంగలించాలని అనుకుని విషయం ఆమె భర్త విజయ్ కుమార్ చెవిలో వేసింది. స్టేషన్లోని వెండిని దొంగతనం చేసిన తరువాత , ఆ సొమ్ముని ఎవరు గుర్తు పట్టుకోకుండా , మార్పు చేయాలి అనుకుని , ఆమె మరిది భరత్ సింహా కు గోల్డ్ షాప్ ఉన్నందున అతని ద్వారా వెండిని కరిగించేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఆ తర్వాత విషయం గతంలో రైటర్ గా ఉన్న రమణ బాబు కి చెప్పి అతన్ని భాగస్వామ్యం చేశారు. ఇంకేముంది ఆ తర్వాత అందరు కలిసి

మే 2022 తేదీన కర్నూల్ తాలూకా పోలీస్ స్టేషన్ లో రిపోర్ట్ అయిన ఎక్సైజ్ కేసుల లోని మద్యం బాటిల్లను ధ్వంసం చేసే క్రమంలో అందరూ ఉండగా, వాహనాల్లో లోడ్ చేసి తరలించే క్రమనీలో సదరు వెండి వస్తువులను దొంగలినీచడానికి అదే అదునుగా భావించారు. పోలీస్ స్టేషన్ ఫస్ట్ ఫ్లోర్ లో ఉన్న వెండి వస్తువులను తీసుకుని అనంతరం సీఐ గదిలో ఉన్న బీరువా లోకి మార్పు చేశారు.

సీఐతో పాటు స్టేషన్లో సిబ్బంది మద్యం బాటిల్ల ధ్వంసం చేసేందుకు వాహనాల్లో వెళ్ళగా, మహిళా కానిస్టేబుల్ అమరావతి తన ఇంటికి వెళ్లడం జరిగింది. తిరిగి ఆ తర్వాత రాత్రి 11.30 గంటలకి సివిల్ డ్రెస్ లో స్టేషన్ కి వచ్చి సెంట్రీ తప్ప ఎవరు లేరని గమనించి సెంట్రీ తో ఐదు నిమిషాలు మాట్లాడి మళ్ళీ వెళ్లిపోవడం జరిగింది.ఆ తరువాత తెల్లవారుజామున రెండు నుంచి మూడు గంటల మద్యలో భర్త తో పోలీసు స్టేషన్ కాంపౌండ్ లో సీఐ రూమ్ వెనుకకు వచ్చి ముందే తను తెరిచి పెట్టుకున్న గ్రిల్స్ లేని కిటికీ లో భర్త ని లోనికి పంపించి బీరువా లో ఉన్న రెండు బ్యాగ్ లలో ఉన్న వెండిని దొంగలించి అక్కడి నుండి వెళ్ళిపోయారు.

చోరీ సొమ్ముతో దర్జా

తరువాత కాలక్రమేనా ఆ వెండిని తన మరిది భరత్ సహాయంతో వెండి స్వరూపాన్ని మర్చినారు. దాదాపు 23 కేజీల వెండిని నగదుగా మార్చుకున్నారు. వచ్చిన సొమ్ముతో కొత్త కియో కారు, ఓ బంగ్లా కొనుక్కొని.. దర్జా చేస్తూ వచ్చారు.

డొంక కదిలింది ఇలా

ఆ తరువాత తన సొమ్ము కోసం యజమాని , వాణిజ్య పనుల శాఖ వేసిన ఫైన్ కట్టి, రిలీజ్ ఆర్డర్ పొంది , సొమ్ము రిలీజ్ చేసుకొనేందుకు ప్రయత్నం చేస్తున్నాడు., ఆ సొమ్ము గురించి వెతకగా కనపడలేదని , సొమ్ము మాయం లో వారి పై అనుమానం పడి కేసు నమోదు చేశారని తెలుసుకుని పరారయ్యే ప్రయత్నంలో ఉన్నారు. అరెస్ట్ చేసి, ఉద్యోగం కూడా తీయిస్తారని అనుకుని, మిగిలిన సొమ్ము తో కర్ణాటక కి పారిపోయి , సొమ్ముని అమ్ముకుని, హై కోర్టు లో బెయిల్ తీసుకుందామని కియో కారులో పారి పోతుండగా అప్పటికే సమాచారం అందుకున్న పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ. 10 లక్షల నగదు, 81.52 కేజి ల వెండి ని స్వాధీనపరుచుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు.

ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి. ప్రసాద్, డిఎస్పీలు కెవి మహేష్, యుగంధర్ బాబు, సిఐలు రామలింగయ్య, అబ్దుల్ గౌస్, తబ్రేజ్, శ్రీనివాసులు, ఎస్సై మన్మథవిజయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్.. మంటల్లో లారీ.. డ్రైవర్ మృతి

అమరావతి, ఏప్రిల్ 1:రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ వైర్లు తాకడంతో ఓ లారీ దగ్ధమయింది. మంటల్లోంచి తప్పించుకునే క్రమంలో లారీ డ్రైవర్ కిందకి దూకే సమయంలో విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. ఈ సం

భారతదేశ ఇంధన రంగంలో వస్తున్న మార్పులకు కీలకం కానున్న విభిన్న వృత్తాకార పునరుత్పాదక శక్తి, క్లిష్టమైన ఖనిజ సరఫరా వ్యవస్థ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:ఇంధన వినియోగం లో మార్పులు తీసుకురావడానికి విభిన్న వృత్తాకార పునరుత్పాదక శక్తి, క్లిష్టమైన ఖనిజ సరఫరా వ్యవస్థను పటిష్టం చేయడం అనే అంశంపై ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జీ-20 అధ్యక్ష హోదాలో గుజరాత్‌లోని గాంధీనగర్‌లో 2023 ఏప్రిల్ 3న జరిగే 2వ ఎనర్జీ ట్రాన్సిషన్ వర్కింగ్ గ్రూప్ సమావేశంలో భాగంగా ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) కౌన్సిల్ ఆన్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్ (అఇఇచి) సహకారంతో నూతన పునరుత్పాదక ఇంధన శాఖ, గనుల శాఖ, ఇంధన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుంది. ఇంధనరంగంలో మార్పులు తీసుకు రావడానికి పునరుత్పాదక శక్తి, క్లిష్టమైన ఖనిజ సరఫరా వ్యవస్థలను, విలువ ఆధారిత రవాణా వ్యవస్థ అభివృద్ధి అంశాలపై సమావేశం చర్చిస్తుంది.

నూతన పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ భూపిందర్ సింగ్ భల్లా గనుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ వివేక్ భరద్వాజ్ ప్రారంభ ప్రసంగం చేస్తారు. సమావేశంలో పరిశ్రమ,విద్యారంగం, విధాన రూపకల్పన రంగాల్లో ప్రపంచంలోని ప్రముఖ నిపుణులు సమావేశంలో పాల్గొంటారు.

ప్రారంభ సమావేశం తర్వాత కౌన్సిల్ ఆన్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్ సీఈఓ డాక్టర్ అరుణభా ఘోష్ సంస్థ రూపొందించిన 'శక్తి పరివర్తన కోసం స్థితిస్థాపకమైన పునరుత్పాదక శక్తి సరఫరా గొలుసులను అభివృద్ధి చేయడం' మరియు 'క్లిష్టమైన ఖనిజాల సరఫరా వ్యవస్థలో సమస్యలు పరిష్కరించడం' అనే అంశాలపై సిద్ధం చేసిన నివేదికలను విడుదల చేస్తారు. ఈ కార్యక్రమంలో పునరుత్పాదక ఇంధన సరఫరావ్యవస్థను పటిష్టం చేయడం, ఉత్పత్తిని ఎక్కువ, లభ్యత మెరుగుపరచడం ద్వారా ఖనిజ విలువ వ్యవస్థను బలోపేతం చేయడం అనే రెండు అంశాలపై రెండు ప్యానెల్ చర్చలు ఉంటాయి. ఈ కార్యక్రమంలో ఎనర్జీ ట్రాన్సిషన్ వర్కింగ్ గ్రూప్ అధ్యక్షుడు, విద్యుత్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అలోక్ కుమార్, ఆసియా అభివృద్ధి బ్యాంకు ,దక్షిణాసియా ప్రాంతీయ విభాగం డైరెక్టర్ జనరల్ కెనిచి యోకోయామా, గుజరాత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మమతా వెర్మ, ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ (ఎఐ) ఎనర్జీ ఎఫిషియన్సీ డివిజన్ హెడ్ డాక్టర్ బ్రెయిన్ మదర్ వే,ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ అజయ్ మాథుర్, అంతర్జాతీయ పునరుత్పాదక ఇంధన సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ గౌరీ సింగ్, ఓఎన్జీసీ విదేశ్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజర్షి గుప్తా, ఇంధన రంగంపై ఏర్పాటైన సీఐఐ జాతీయ కమిటీ సహ అధ్యక్షుడు శ్రీ రాజీవ్ రంజన్ మిశ్రా, ప్రైవేట్ సెక్టార్ ఆపరేషన్స్, ఏడీబీ దక్షిణాసియా హెడ్ శ్రీ మయాంక్ చౌదరి, రీసెర్చ్ స్ట్రాటజీ అండ్ ఇన్నోవేషన్, ఎకనామిక్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఆసియన్ ఈస్ట్ ఆసియా (ఇఖీఎం) డైరెక్టర్ డాక్టర్ వి. అన్బుమొళి, ఎనర్జీ ట్రాన్సిషన్, ఏడీబీ డైరెక్టర్ డాక్టర్ ప్రదీప్ తారకన్ పాల్గొంటారు.

కర్బన ఉద్గారాలు, వాతావరణ పరంగా ఎక్కువ అవుతున్న ప్రమాదాలు, భౌగోళిక రాజకీయ ప్రతికూలత పరిస్థితులతో ప్రపంచ ఆర్థిక అభివృద్ధి ముడిపడి ఉంటుంది. ప్రపంచం శూన్య ఉద్గారాల విడుదల స్థాయికి చేరుకోవడానికి 2021 2050 మధ్య సౌర మరియు పవన విద్యుత్ సామర్థ్యాలు వరుసగా 17, 10 రెట్లు పెరగాల్సి ఉంటుంది. విద్యుత్ వినియోగంలో ఆశించిన మార్పులు రావడానికి వార్షిక బ్యాటరీ విస్తరణలు వరుసగా 50 రెట్లు మరియు 28 రెట్లు పెరగాలి. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయడానికి సౌర, గాలి, బ్యాటరీలు, హైడ్రోజన్ వంటి పునరుత్పాదక ఇంధన వనరులు ప్రపంచ దేశాలకు అందుబాటులో వచ్చినప్పుడు మాత్రమే శూన్య ఉద్గారాల విడుదల స్థాయికి చేరుకోవడానికి అవకాశం కలుగుతుంది. లు ప్రాప్యతను పొందగలిగితే మాత్రమే పునరుత్పాదకతలకు ప్రమాద నిరోధక పరివర్తన సాధ్యమవుతుంది. పునరుత్పాదక శక్తి వ్యవస్థాపిత సామర్థ్యంలో భారతదేశం ఇప్పటికే ప్రపంచంలో 4వ స్థానంలో ఉంది. 2070 నాటికి శూన్య ఉద్గారాల విడుదల స్థాయి లక్ష్యాన్ని చేరుకోవడానికి వేగంగా చర్యలు అమలు చేస్తోంది.

క్లీన్ ఎనర్జీ సాంకేతిక పరిజ్ఞానంలో ఉపయోగించే అనేక ఖనిజాలు చాలా అరుదుగా లభిస్తాయి. కొన్ని భౌగోళిక ప్రాంతాలలో మాత్రమే ఖనిజాలు కేంద్రీకృతమై ఉంటాయి. పునర్వినియోగం,నిరంతరం రీ సైకిల్ చేయగల సామర్థ్యం ఖనిజ-ఆధారిత సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉంటుంది. తగిన సాంకేతిక పరిజ్ఞానం, వినియోగం వల్ల విశ్వసనీయమైన పదార్థాలు సరఫరా చేయడానికి వీలవుతుంది. వృత్తాకార ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి, విలువ ఆధారిత ఖనిజ సరఫరా చేయడానికి ఈ చర్య సహాయపడుతుంది. దాని అధ్యక్ష హోదాలో జీ-20 దేశాలకు భారతదేశం ప్రతిపాదించిన మిషన్ లైఫ్ (పర్యావరణహిత జీవనశైలి) సూత్రాలు పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి, వినియోగంలో వృత్తాకార ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి దోహదపడతాయి.

ఈ కార్యక్రమంలో ముగింపు ప్రసంగాన్నినూతన పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ దినేష్ డి జగ్దాలే ,గనుల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి డాక్టర్ వీణా కుమారి ఇస్తారు.

2022 డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికానికి ప్రభుత్వ రుణ నిర్వహణపై త్రైమాసిక నివేదిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:కేంద్ర ఆర్థిక శాఖ ఆధ్వర్యంలోని ప్రభుత్వ రుణ నిర్వహణ విభాగం (పీడీఎంసీ), ప్రభుత్వ రుణ నిర్వహణపై 2010-11 ఏప్రిల్-జూన్ త్రైమా సికం (క్యూ1) నుంచి క్రమం తప్పు కుండా నివేదిక విడుదల చేస్తోంది. ఇప్పుడు, 2022 అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించిన (క్యూ3ఎఫ్‌వై23) నివేదికను విడుదల చేసింది.

క్యూ3ఎఫ్‌వై23లో, కాల గడువు సెక్యూరిటీల ద్వారా, కేంద్ర ప్రభుత్వం రుణ క్యాలెండర్‌లో నోటిపై చేసిన రూ.3,18,000 కోట్ల మొత్తానికి బదులు రూ.3,51,000 కోట్లను సేకరించింది. (క్యూ2ఎఫ్‌వై23 చివరి వేలం మొత్తం క్యూ3ఎఫ్‌వై23లో సర్దుబాటు జరిగింది). ఈ త్రైమాసికంలో కాల గడువు ముగిసిన రూ.85,377.9 కోట్లను తిరిగి చెల్లించింది. ప్రాథమిక జారీల సగటు రాబడి క్యూ2ఎఫ్‌వై23లోని 7.33 శాతం నుంచి క్యూ3ఎఫ్ వై23లో 7.38 శాతానికి పెరిగింది. కొత్తగా జారీ చేసిన సెక్యూరిటీల సగటు మెచ్యూరిటీల కాల గడువు క్యూ2ఎఫ్‌వై23లోని 15.62 సంవత్సరాలతో పోలిస్తే క్యూ3ఎఫ్‌వై23లో 16.56 సంవత్సరాలకు పెరిగింది. 2022 అక్టోబర్- డిసెంబర్‌లో, క్యాష్ మేనేజ్‌మెంట్ బిల్లుల ద్వారా కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా సేకరించలేదు. ఈ త్రైమాసికంలో ప్రభుత్వ సెక్యూరిటీల కోసం రిజర్వ్ బ్యాంక్ ఒక్క ఓపెన్ మార్కెట్ లావాదేవీని కూడా చేపట్టలేదు. ఆ త్రైమాసికంలో మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ, స్పెషల్ లిక్విడిటీ ఫెసిలిటీ సహా లిక్విడిటీ అడ్జస్ట్‌మెంట్ ఫెసిలిటీ (ఎల్ఏఎఫ్) కింద ఆర్‌బీఐ నికర రోజువారీ సగటు ద్రవ్యత రూ.39, 604 కోట్లుగా ఉంది.

తాత్కాలిక సమాచారం ప్రకారం, ప్రభుత్వ స్థూల రుణాలు ('ప్రజా పద్దుల' రుణాలు సహా) 2022 సెప్టెంబర్ చివరి నాటికి ఉన్న రూ.1,47, 19,572.2 కోట్ల నుంచి 2022 డిసెంబర్ చివరి నాటికి రూ.1,50, 95,970.8 కోట్లకు స్వల్పంగా పెరిగాయి. త్రైమాసిక ప్రాతిపదికన 2.6 శాతం వృద్ధిని ఇది సూచిస్తుంది. మొత్తం స్థూల రుణాల్లో ప్రజా పద్దుల రుణం 2022 సెప్టెంబర్ చివరి నాటి 89.1 శాతంగా ఉంటే, 2022 డిసెంబర్ చివరి నాటికి 89.0 శాతంగా ఉంది. దాదాపు 28.29 శాతం సెక్యూరిటీలు 5 సంవత్సరాల కంటే తక్కువ కాల గడువుతో ఉన్నాయి.

10-సంవత్సరాల ప్రామాణిక సెక్యూరిటీపై రాబడి 2022 సెప్టెంబర్ త్రైమాసికం ముగిసే సమయానికి 7.40% నుంచి 2022 డిసెంబర్ త్రైమాసికం ముగింపు నాటికి 7.33 %కి తగ్గింది. తద్వారా ఆ త్రైమాసికంలో 7 బేసిస్ పాయింట్లు తగ్గింది. ద్రవ్యోల్బణాన్ని నియంత్రిం చేందుకు, 2022 డిసెంబర్ 7న, రెపో రేటును 5.90% నుంచి 6.25%కు 35 బేసిస్ పాయింట్ల మేర ఆర్‌బీఐ ఎంపీసీ పెంచింది. ద్వితీయ మార్కెట్‌లో, సమీక్ష కాల త్రైమాసికంలో 10 సంవత్సరాల ప్రామాణిక సెక్యూరిటీల్లో ఎక్కువ ట్రేడింగ్ కారణంగా, 7-10 సంవత్సరాల కాల గడువు సెక్యూరిటీల్లో ట్రేడింగ్ కార్యకలాపాలు తగ్గాయి. ఈ త్రైమాసికంలో, ద్వితీయ మార్కెట్‌లో మొత్తం "కొనుగోలు" లావాదేవీల్లో 24.41 శాతం, మొత్తం "విక్రయ" లావాదేవీల్లో 24.08 శాతం వాటాతో ప్రైవేట్ రంగ బ్యాంకులు ఆధిపత్యం చెలయిం చాయి. ఆ తర్వాతి స్థానాల్లో విదేశీ బ్యాంకులు, ప్రాథమిక డీలర్లు, ప్రభుత్వ రంగ బ్యాంకులు, మ్యూచువల్ ఫండ్‌లు ఉన్నాయి. నికర ప్రాతిపదికన చూస్తే, సెకండరీ మార్కెట్‌లో విదేశీ బ్యాంకులు, ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాథమిక డీలర్లు నికర విక్రయదార్లుగా ఉండగా; సహకార బ్యాంకులు, ఎఫ్ఐలు, బీమా కంపెనీలు, మ్యూచువల్ ఫండ్‌లు, ప్రైవేట్ రంగ బ్యాంకులు, 'ఇతరులు' నికర కొనుగోలుదార్లుగా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీల కొనుగోళ్లలో, 2022 సెప్టెంబర్ చివరి నాటికి వాణిజ్య బ్యాంకుల వాటా 38.3 శాతంగా ఉండగా, 2022 డిసెంబర్ చివరి నాటికి అది స్వల్పంగా 38.0 శాతానికి తగ్గిందని గణాంకాలు సూచిస్తున్నాయి.

పూర్తి నివేదికను ఇక్కడ చూడండి: అక్టోబర్-డిసెంబర్ (క్యూ3ఎఫ్‌వై23) కాలానికి ప్రభుత్వ రుణ నిర్వహణపై త్రైమాసిక నివేదిక.

జనరల్ నావల్ ఆపరేషన్స్ (డిజిఎన్ఓ) డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వైస్ అడ్మిరల్ అతుల్ ఆనంద్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:డైరెక్టర్ జనరల్ నేవల్ ఆపరేషన్స్‌గా వైస్ అడ్మిరల్ అతుల్ ఆనంద్, ఏవీఎస్ఎమ్, వీఎస్ఎమ్, శనివార (01 ఏప్రిల్ 2023న) బాధ్యతలు స్వీకరించారు. అతుల్ ఆనంద్ తొలత 01 జనవరి 1988న ఇండియన్ నేవీ యొక్క ఎగ్జిక్యూటివ్ శాఖలో నియమించబడ్డారు. అతను నేషనల్ డిఫెన్స్ అకాడమీ (71వ కోర్సు, డెల్టా స్క్వాడ్రన్) డిఫెన్స్ సర్వీసెస్ కమాండ్ అండ్ స్టాఫ్ కాలేజ్, మిర్పూర్ (బంగ్లాదేశ్) మరియు నేషనల్ డిఫెన్స్ కాలేజ్, న్యూ ఢిల్లీలో పూర్వ విద్యార్థి. అతను అమెరికలో హవాయిలో నిర్వహించిన 'ఆసియా పసిఫిక్ సెంటర్ ఫర్ సెక్యూరిటీ స్టడీస్'లో నిర్వహించిన ప్రతిష్టాత్మకమైన అడ్వాన్స్ సెక్యూరిటీ కోఆపరేషన్ శిక్షణ కార్యక్రమానికీ హాజరయ్యాడు. అతుల్ ఆనంద్ డిఫెన్స్ అండ్ స్ట్రాటజిక్ స్టడీస్‌లో ఎంఫిల్ మరియు ఎంఎస్సీ, డిఫెన్స్ స్టడీస్‌లో మాస్టర్స్ మరియు బీఎస్సీ డిగ్రీ పూర్తి చేశారు. ఆయన అందించిన సేవలకు గాను అతి విశిష్ట సేవా పతకం మరియు విశిష్ట సేవా పతకం లభించాయి. టార్పెడో రికవరీ నౌక ఐఎన్ టీఆర్వీ ఏ72, క్షిపణి పడవ ఐఎన్ఎస్ చతక్, కార్వెట్ ఐఎన్ఎస్ ఖుక్రీ మరియు డిస్ట్రాయర్ ఐఎన్ఎస్ ముంబై యొక్క కమాండ్‌తో సహా తన నౌకాదళ వృత్తిలో అనేక కీలక పదవులలో గతంలో అతుల్ ఆనంద్ నియమితులై సేవలందించారు. దీనికి తోడు అతుల్ ఆనంద్ జాయింట్ డైరెక్టర్ సిబ్బంది అవసరాలు, వెల్లింగ్‌టన్‌లోని డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కాలేజ్‌లో డైరెక్టింగ్ స్టాఫ్, డైరెక్టర్ నావల్ ఆపరేషన్స్ మరియు డైరెక్టర్ నావల్ ఇంటెలిజెన్స్ (ఓపీఎస్) విభాగాలలో కూడా సేవలందించారు. రక్షణ మంత్రిత్వ శాఖ (నేవీ) యొక్క ఇంటిగ్రేటెడ్ హెడ్ క్వార్టర్స్‌లో ప్రిన్సిపల్ డైరెక్టర్ నేవల్ ఆపరేషన్స్ మరియు ప్రిన్సిపల్ డైరెక్టర్ స్ట్రాటజీ, కాన్సెప్ట్స్ అండ్ ట్రాన్స్‌ఫర్మేషన్‌గా కూడా పనిచేశారు. ఫ్లాగ్ ఆఫీసర్‌గా అతుల్ ఆనంద్ అతను అసిస్టెంట్ చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ (ఫారిన్ కోఆపరేషన్ అండ్ ఇంటెలిజెన్స్), ఖడక్వాస్లాలోని నేషనల్ డిఫెన్స్ అకాడమీలో డిప్యూటీ కమాండెంట్ మరియు చీఫ్ ఇన్‌స్ట్రక్టర్‌గా, మహారాష్ట్ర నావల్ ఏరియా కమాండింగ్ ఫ్లాగ్ ఆఫీసర్ మరియు కర్ణాటక నావల్ ఏరియా కమాండింగ్ ఫ్లాగ్ ఆఫీసర్‌గా పనిచేశారు. వైస్ అడ్మిరల్ అతుల్ ఆనంద్ గూర్లుఖ్‌ను వివాహం చేసుకున్నారు. ఆయనకు ఇద్దరు పిల్లలు. మొదటి సంతానం రష్మీ ముంబైలో న్న డిజిటల్ మార్కెటింగ్ వ్యవస్థాపకుడిగా పని చేస్తున్నారు. అబ్బాయి రోహన్ ఐర్లాండ్‌లోని డబ్లిన్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు.

భారతదేశ యువత ఆలోచనలకు సాధికారత కల్పించడానికి కాలండర్‌ను విడుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1: నీతి ఆయోగ్‌కు చెందిన అటల్ ఇన్నోవేషన్ మిషన్ (ఎఐఎం), మూడు కొత్త రిసోర్సులను విడుదల చేసింది. ఇవి భారతదేశ యువతలో వినూత్న ఆవిష్కరణలకు, సృజనాత్మకతకు వీలు కల్పించేందుకు ఉద్దేశించినవి. ఇందుకు సంబంధించిన ఆవిష్కరణ కార్యక్రమంలో ఎటిఎల్ టింకరింగ్ కరికులమ్, ఎక్విప్‌మెంట్ మాన్యువల్, 2023'24 సంవత్సరానికి కార్యకలాపాల కాలండర్‌ను విడుదల చేశారు. టిఎల్ టింకరింగ్ కరికులమ్, విద్యార్థులు వినూత్న ఆవిష్కరణల నైపుణ్యాలకు పదును పెట్టేది. మేకర్‌ఘాట్‌తో కలిసి కరికులమ్‌ను అభివృద్ధి చేశారు. ఇందులో విస్తృత కాన్సెప్ట్‌లను అభివృద్ధి చేయడం జరిగింది. ఇందులో మౌలిక ఎలక్ట్రానిక్స్ నుంచి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వరకు, 3డి ప్రింటింగ్ నుంచి ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వరకు ఉన్నాయి. ఈ పాఠ్యప్రణాళికతో విద్యార్థులు, రోజువారి సమస్యలకు సృజనాత్మక పరిష్కారాలు కనుగొనడానికి వీలు కలుగుతుంది. అలాగే వీరికి అనుభవం, అనుభవంతోపాటు విజ్ఞానం అందుతుంది.

ఎక్విప్‌మెంట్ మాన్యువల్ లో దేశవ్యాప్తంగాగల పాఠశాలలోని అటల్ టింకరింగ్ లాబ్‌లలోని పరికరాల గురించిన సమగ్ర మార్గదర్శకాలు ఉంటాయి. ఈ మాన్యువల్‌లో ఒక్కోపరికరం, ఉపకరణం ఉపయోగాలు, దాని వివరాలు, అది ఏఏ ప్రయోగాలకు ఉపయోగపడుతుంది వంటి వివరాలు ఉంటాయి. అలాగే ఈ మాసపు కార్యకలాపాలు అంటూ ప్రత్యేక వివరాలు కూడా ఉన్నాయి. ఎటిఎల్ ప్రయోగశాలలోని పరికరాల ద్వారా విద్యార్థులు సృజనాత్మక పరిశోధనలు , ప్రయోగాలు చేయడానికి వీలు కలుగుతుంది. వినూత్న ఆవిష్కరణలు, వివిధ సమస్యలకు పరిష్కారాలను అన్వేషించాలనుకునే వారికి ఇది ఎంతగానో ఉపకరిస్తుంది..

2023'24 కాలండర్ ఈవెంట్స్‌లో సంవత్సరం పొడవునా చేపట్టదలచిన ఈవెంట్లు, వర్క్‌షాపులు, పోటీలు, ఆవిష్కరణల ప్రమోషన్, విద్యార్థులలో ఎంటర్‌ప్రెన్యూయర్‌షిప్ ఆలోచనలను పెంపొందించడం వంటివి ఉన్నాయి. ఈ కాలండర్‌తో తాజా టింకరింగ్ కరికులమ్, ఎక్విప్‌మెంట్ మాన్యువల్‌లను అనుసంధానం చేశారు. ఇందులో ప్రత్యేకంగా ఈ మాసపు కార్యకలాపం అనే సెక్షన్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో విద్యార్థులకు ఆసక్తి కలిగించే విధంగా ఎటిఎల్ లో చేసే ప్రయోగాలను పొందుపరిచారు. ప్రతి నెలకు సంబంధించి వీటిని ఇచ్చారు.

కరికులమ్, మాన్యువల్, కాలెండర్ ల విడుదల సందర్భంగా మాట్లాడుతూ ఎఐఎం మిషన్ కు చెందిన డాక్టర్ చింతన్ వైష్ణవ్, ఈ కొత్త రిసోర్సులను విడుదల చేయడం తమకు ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. ఇది ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా ఉందని, స్వావలంబిత భారతదేశాన్ని తీర్చిదిద్దేందుకు అనువుగా ఉందని అన్నారు. ఈ చర్యలు భవిష్యత్తులో దేశ యువత సాధికారత పొందడానికి, రేపటి అవసరాలకు అనుగుణంగా ఆవిష్కరణలకు సంబంధించిన నైపుణ్యాలను సంతరించుకోవడానికి ఉపయోగపడతాయని , ఆ రకంగా వారు మార్పుకు సారథులు కాగలుగుతారని చెప్పారు.

అటల్ ఇన్నోవేషన్ మిషన్, ఆవిష్కరణలు, ఎంటర్‌ప్రెన్యూయర్ షిప్ సంస్కృతిని యువతలో పెంపొందింప చేసేందుకు కట్టుబడి ఉంది. ప్రస్తుతం ప్రారంభించిన ఈ వనరులు ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలుస్తాయి.

ఈ వనరులతో దేశవ్యాప్తంగా గల ఉపాధ్యాయులు, మెంటార్లు, విద్యార్థులు మెరుగైన భారతదేశానికి అవసరమైన ఆవిష్కరణలు, నైపుణ్యాలు సాధించడానికి వీలుకలుగుతుంది.

అరుగురు ఎర్ర చందనం స్మగ్లర్లు అరెస్ట్.. రూ.కోటి విలువైన దుంగలు స్వాధీనం

తిరుపతి, ఏప్రిల్ 1: అంతరాష్ట్ర ఎర్రచందన స్మగ్లర్లు 6 మంది అరెస్టు చేయడంతో పాటు వారి నుంచి కోటి రూపాయలు విలువ గల 31 ఎర్రచందనం దొంగలు స్వాధీనం చేసుకోవడంతో పాటు రెండు కార్లు రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ పరమేష్ రెడ్డి మాట్లాడుతూ.. అక్రమ రవాణా కట్టడికి ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. తిరుపతి జిల్లా వెస్ట్ సబ్ డివిజన్ భాకరాపేట సర్కిల్ ఎర్ర వారి పాలెం పరిధిలో కోటి రూపాయలు విలువగల ఎర్రచందనం దొంగలను స్వాధీనం చేసుకోవడంతో పాటు రెండు కార్లు రెండు ద్విచక్ర వాహనాలను సాధించడం జరిగిందని తెలియజేశారు. ప్రతిరోజు విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టడం జరుగుతున్నదన్నారు.

ఎర్ర వారి పాలెం మండలం ఎల్లమంద పంచాయితీ, ఎల్లమంద, ఉస్తికా యల పెంట రోడ్ల గల ఎల్లమంద క్రాస్ వద్ద అంతరాష్ట్ర ఎర్రచందన మురాకి చెందిన ఒకరిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే పరారీలో ఐదు మంది ఉన్నారన్నారు.

అక్రమ రవాణాల్లో పట్టుబడిన ముఠా సభ్యులు అనేక పర్యాయాలు శేషాలా అడవుల్లోకి వచ్చి ఎర్రచందన దొంగలను సరికి వెళ్లే వారన్నారు. వీరిపై ఇదివరకే కేసులు ఉన్నాయన్నారు. వీరంతా తమిళనాడు రాష్ట్రం పరిసర ప్రాంతాలకు చెందిన ముఠా సభ్యులుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. పారిపోయిన ముద్దాయిలందరూ అంతరాష్ట్ర స్మగ్లర్లే అన్నారు. ఎర్రచందనం కూలీలను శేషాచల అడవుల్లోకి తీసుకుని వచ్చి ఎర్రచందనం చెట్లను నరికి చెన్నై, బెంగళూరులోని బడా స్మగ్లర్లకు దొంగలను సరఫరా చేసే వారిని విచారణలో తేలిందన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణాను కట్టడి చేయడానికి ప్రత్యేక నిఘా వ్యవస్థ తో పాటు బృందాలను కూడా ఏర్పాటు చేశామన్నారు.

ఇతర రాష్ట్రాల్లో కూడా నిఘా ఉంచడం జరిగిందన్నారు. అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లో కూడా ఉపేక్షించేది లేదన్నారు. అరెస్టు కాబడిన వారిలో తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి జిల్లా, అనుదుర్ గ్రామం చెందిన షేక్ శాఫీల, 39 సంవత్సరాలు. పరార్ లో ఉన్నవారు తమిళనాడు రాష్ట్రం క్రిష్ణగిరి జిల్లా అమ్మపల్లి గ్రామం చెందిన గోపీనాథ్ పేతి నాయుడు 30 సంవత్సరాలు. అదే జిల్లా అలసందపురం గ్రామానికి చెందిన బి ఆనందం 60 సంవత్సరాలు. అదే రాష్ట్రం వేలూరు జిల్లా అలసంద పురం గ్రామానికి చెందిన గజేంద్ర 36 సంవత్సరాలు. తమిళనాడు రాష్ట్రం నట్రవల్లి తాలూకా చెందిన అనుముతు 30 సంవత్సరాలు వీరు పరార్ లో ఉన్నారన్నారు.

వీరి కోసం గాలిస్తున్నట్లు పేర్కొన్నారు. వెస్ట్ డిఎస్పి నర్సప్ప సూచనలకు అనుగుణంగా భాకరాపేట సిఐ తులసీరామ్, ఎస్సై ప్రకాష్, వెంకటేశ్వర్లు సిబ్బంది నిఘా ఉంచి పట్టుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో అడిషనల్, ఎస్పీ అడ్మిన్ వెంకట్రావు. లా అండ్ ఆర్డర్ అదనపు ఎస్పీ కులశేఖర్, క్రైమ్ అదనపు ఎస్పీ, విమల కుమారి, వెస్ట్ డిఎస్పి నర్సప్ప, సిఐ తులసీరామ్, ఎస్సైలు ప్రకాష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సత్ఫలితాలు ఇస్తున్న మొబైల్ హంట్.. ఎస్పి పరమేశ్వర్ రెడ్డి

తిరుపతి, ఏప్రిల్ 1:తిరుపతి జిల్లా పరిధిలో మొబైల్ పోగొట్టుకున్న వారికోసం ప్రత్యేకంగా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9490617873. ఈ నెంబర్ వాట్సాప్ కు వచ్చిన ఫిర్యాదులపై సత్ఫలితాలు వస్తున్నాయని తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. సైబర్ ల్యాబ్ నిపుణులు మొబైల్ అంట ద్వారా వచ్చిన ఫిర్యాదును వెంటనే దర్యాప్తు చేసి సెల్ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు నాలుగు విడతలుగా సుమారు లక్ష ఇరవై నాలుగు వేల 50000 రూపాయలు టెలిఫోన్లను అందజేయడం జరిగిందని వివరించారు. నాలుగో విడత రికవరీ చేసిన 45,00,000 విలువ గల 250 మొబైల్ ఫోన్లను ఈరోజు అందజేయడం జరుగుతున్నదని వివరించారు.

రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా తిరుపతి జిల్లా పోలీసులు అతి తక్కువ సమయంలోనే వివిధ రాష్ట్రాల నుండి సెల్ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వాటి విలువ రూ.1,19,00,000 రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. సైబర్ క్రైమ్ టీం పోలీసులు మొబైల్ ట్రాకింగ్ పై బాగా పనిచేస్తున్నారన్నారు. మొబైల్ మిస్సింగ్ గురించి ప్రజలు పోలీస్ స్టేషన్ వెళ్లడంపై అసౌకర్యం ఉందని ఫీడ్ బ్యాక్ రావడంతో రాష్ట్ర డీజీపీ ఆదేశాలపై సులువుతరమైన పద్ధతిలో వాట్సాప్ నెంబర్ 9490617873 ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సెల్ఫోన్ పోగొట్టుకున్నా.. దొంగతనం జరిగినా వారు పోలీస్ వాట్సప్ సర్వీస్ వాడుకోవాలని కోరారు. నగరంలో ఉన్న ప్రధాన కొరియర్ సర్వీస్ కేంద్రాలు బాధితులకు ఉచితంగా అందించడానికి ముందుకు వచ్చారన్నారు. మొబైల్ రికవరీ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన సైబర్ ల్యాబ్ సిఐ రామచంద్ర రెడ్డి ని అభినందించి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ వెంకట్రావు, లా అండ్ ఆర్డర్ అదనపు ఎస్పి కులశేఖర్, క్రైమ్ అదనపు ఎస్పీ విమల కుమారి, సైబర్ క్రైమ్ ల్యాబ్ సిఐ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

జగన్ బిజీ బిజీ- మంత్రుల తీసివేతలు, కూడికలతో తలమునకలు..

అమరావతి, ఏప్రిల్ 1: అసెంబ్లి బడ్జెట్ సమావేశాల మొదలు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి క్షణం తీరిక లేకుండా బిజీబిజీగా గడుపుతున్నారు. సమావేశాలు జరుగుతున్న సమయంలోనే మార్చి 17న ఆయన ఢిల్లిట వెళ్లి వచ్చారు. ఆవెంటనే ఎమ్మెల్సీ ఎన్నికలు, వాటి ఫలితాలు..పార్టీలైన్ దాటిన ఎమ్మెల్యేలపై వేటు..వారంతా రోడ్డెక్కి ఆరోపణలు చేయడం?ఈలోపే గవర్నర్‌ను కలవడం, మరోమారు ఢిల్లికి వెళ్లిరావడం.. ఈ నడుమ పార్టీ ముఖ్యులతో మంతనాలు జరపడం..ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వంపై వర్క్ షాప్ నిర్వహించబోతుండటం .. వీటన్నింటి నడుమ శాఖల సమీక్షలు.. వెరసి ముఖ్యమంత్రి వైయస్ జ

స్వధార్ గృహ్ పథకం - అక్రమాలకు నిలయం..

అమరావతి, ఏప్రిల్ 1:వివిధ కారణాల వల్ల కుటుం బానికి దూరమై ఆదరణ కరువైన వారి కోసం ప్రభుత్వం వసతి గృహాలు నిర్వహిస్తోంది. ముఖ్యంగా అనాధలైన మహిళలు, పిల్లలు, ట్రాఫికింగ్ నుంచి విముక్తి లభించిన యువతులు, ప్రత్యేక వికలాంగులు, సీనియర్ సిటిజన్‌లు, మాదకద్రవ్యాలకు బానినలు, యాచకులు, నిరాశ్రయుల కోసం ఆశ్రయం కల్పించడమే వీటి లక్ష్యం. వైద్యం, భోజనం, రక్షణ, కనీస సౌకర్యాలతోపాటు సామాజిక భద్రత అందిం చాల్సి ఉంది. ఈ తరహా మహిళా, శిశు గృహాలు, సంరక్షణ కేంద్రాలను ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు కూడా నిర్వహిస్తున్నాయి. ఆయా తరహా కేంద్రాలను నిర్వహించేం దుకు ముందుకు వచ్చిన ఎన్‌జీఓలకు నిబంధనలక నుగు ణంగా ప్రభుత్వం అనుమతులు తప్ప నిసరి.

కాగా ఈ మహి ళలు, పిల్లల కోసం ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి న స్వధార్ గృహ్ పథకం కింద వీరికి చేయూ తనివ్వడం జరుగుతోంది. మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ పర్యవేక్షణలో కొనసాగే ఈ గృహాల నిర్వహణ కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గతంలోనే మార్గదర్శకాలు జారీ చేసింది.

దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం అజమాయషీ, నిధులతోపాటు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికంగా ఆర్థిక చేయూత లభిస్తోంది. అయితే రాష్ట్రంలోని చాలావరకు అనాధ ఆశ్రమాలు, మహిళా, శిశు గృహాలు నిబంధనలు పాటించకపోవడం తోపాటు శరణాలయాల అల నాపాలనా దారుణ పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లు గత కొద్దిరోజు లుగా ప్రభుత్వానికి ఫిర్యా దులు అందుతున్నాయి. స్వధార్ గృహ్ కింద అందు తున్న నిధులు కైంకర్యం చేస్తూ శరణార్థుల సంక్షేమాన్ని గాలికొదిలే శారన్న ఆరోపణలు ఉన్నాయి. నిధుల దుర్వినియోగంతో పాటు శరణాలయాల నిర్వహణ లోపభూయిష్టంగా ఉందనే ఫిర్యాదులు నేరుగా ప్రభుత్వం దృష్టికి రావడంతో సర్కార్ ఆదేశాలతో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రంగంలోకి దిగింది. విజిలెన్స్ డీజీ శంక ర్రత బాగ్చీ ఆదేశాలతో ప్రాథమిక విచారణ చేపట్టిన అధికారులు భోజనం, వసతి, వైద్యం, రక్షణ, మౌళిక సౌకర్యాల కల్పనలో రాష్ట్రంలోని చాలా గృహాలు విఫలం చెందినట్లు నిర్ధారిం చారు. ఈ నేపథ్యం లో విజిలెన్స్ బృందాలు శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని శరణాలయాలు, గృహాలపై దాడులు నిర్వహించారు.

కమాలు ఇవే..

చాలా గృహాలు స్వధార్ గృహ్ పథకం నిబంధనల క నుగుణంగా నడవడం లేదు. ముఖ్యంగా శరణార్థుల సంఖ్యకు తగిన విధంగా వసతి లేకపోవడం, గదులు కేటాయింపు లేదు. అదేవిధంగా గృహాలు, ఆశ్రమాల్లో ఉండే మహిళలు, పిల్లల భద్రతకు సంబంధించి రక్షణ చర్యల జాడే లేదు. రూల్స్ ప్రకారం సెక్యూరిటీ సిబ్బంది నియామకం, కాంపౌండ్ నిర్మా ణం లేకపోవడం, వైద్య సిబ్బంది కానరాకపోవడం వంటి అంశాలు విజిలెన్స్ తనిఖీల్లో వెలుగు చూశాయి. ప్రస్తుతం వేసవిని పురస్కరిం చుకుని అనుకోకుండా అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటే భారీ ప్రాణనష్టం జరిగే పరిస్థితిపై అధికా రులు ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి సందర్భంలో తగిన అగ్నిమాపక పరికరాలు, జాగ్రత్త చర్యలు శూన్యం. అడ్మిషన్ రిజిస్టర్లు, డిశ్చార్జి రిజిస్టర్లు, డొనేషన్ రిజిస్టర్లు, ఆస్తుల రిజిస్టర్లు, నగదు రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్లు నిర్వహణలో అంతులేని అక్రమాలు, అవినీతిని విజిలెన్స్ బృందాలు గుర్తించాయి. దాదాపు అన్ని చోట్లా రిజిస్ట్రేషన్ గడువు ముగిసినా పునరుద్ధరించక పోవడం గమనార్హం. చాలా సంవత్సరా లుగా ఖాతాల రెగ్యులర్ ఆడిట్ నిర్వహిం చ కపోవడం బట్టబయలైంది. ఇక ఆశ్రయం పొందుతున్న వారికి మౌళిక సౌకర్యాల విషయానికొస్తే సరైన డ్రైనేజీ, మరుగుదొడ్లు లేకపోవడం, వంటగది, భోజన గది, శరణా ర్థులకు సరైన మంచం, దుప్పట్లు లేకపోవడం వంటి అంశాలు గృహాలు నిర్వహణ దుస్థితికి అద్దం పడుతోంది. అనేక చోట్ల భవనాలు శిథిలావస్థకు చేరుకుంటే.. అద్దె భవనాలు మరమ్మ తులకు సిద్ధంగా ఉన్నాయి. భ ద్రత కోసం సీసీ కెమేరాల జాడే లేదు. సామాజిక కార్యకర్తలు, క్లినికల్ సైకాలజిస్టులు హాజరు, సంబంధిత శాఖల పర్యవేక్షణ లేకపోవడం వంటి వైఫల్యాలను అధికారులు నిగ్గు తేల్చారు.

ఆర్టీసీలో కారుణ్య నియమాకాలకు గ్రీన్ సిగ్నల్

అమరావతి, ఏప్రిల్ 1: ఆర్టీసీలో 1168 పోస్టుల భర్తీకి కారుణ్య నియామకాలు చేపట్టేందుకు ఎండీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 29న ఆంధ్రప్రభ ప్రధాన సంచికలో 'అధికారులు కారణ్యం చూపేనా!' శీర్షికన వీరు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, గతంలో ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు చేసిన ప్రయత్నాలను సవివరంగా వివరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వివిధ కేటగిరిల్లోని ఖాళీలను కారుణ్య నియామకాల కింద భర్తీ చేసేందుకు ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్టీసీ అధికారులు ఉత్తర్వులు జారీ చేయడం పట్ల పీటీడీ(ఆర్‌సీ) నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసి యేషన్(ఎన్ ఎంయూఏ) హర్షం ప్రకటించింది. ఈ మేరకు ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుకు ఎన్ఎంయూఏ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీవీ రమణారెడ్డి, వై.శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు వారొక ప్రకటన చేస్తూ 2016 జనవరి 1 నుంచి 2019 డిసెంబర్ మధ్య సర్వీసులో మృతి చెందిన ఉద్యోగుల పిల్లలు, భార్యలకు జీవన భృతి కింద కారుణ్య నియామకాలు ఇవ్వలేదని వారు తెలిపారు.

ఇదే అంశంపై పలుమార్లు ఎన్ఎంయూఏ తరుపు ఆర్టీసీ యాజమాన్యం, ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు వారు గుర్తు చేశారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి ఆదేశాల మేరకు జూనియర్ అసిస్టెంట్, కండక్టర్, డ్రైవర్, శ్రామిక్ పోస్టుల ఖాళీలను వీరితో భర్తీ చేసేందుకు ఎండీ ద్వారకా తిరుమలరావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఇదే క్రమంలో ఆర్టీసీ విలీనం తర్వాత ప్రభుత్వంలో కారుణ్య నియామకాల కోసం ఎదురు చూస్తున్న వారికి కూడా తగిన న్యాయం చేయాలని వారు కోరా రు. కాగా ఆర్టీసీ(పీటీడీ) కార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్‌వీ శేషగిరిరావు, వై.శ్రీని వాసరావు, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదరరావు, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ పీ.సుబ్రమణ్యంరాజు, ఉప ప్రధాన కార్య దర్శులు జీవీ నరసయ్య, ఆవుల ప్రభాకర్, కోశాధికారి ఎండీఏ సిద్దిక్ వేర్వేరు ప్రకటనట్లో హర్షం ప్రకటిస్తూ ఎండీకి కృతజ్ఞతలు తెలిపారు.

గ్లోబల్ బెంచ్‌మార్క్‌లను సెట్ చేస్తున్న భారతదేశ స్టార్టప్‌లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:కేంద్ర సైన్స్ ఉ టెక్నాలజీ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత); ఎర్త్ సైన్సెస్ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత);ఎంఓఎస్ పిఎంఓ, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ మరియు స్పేస్ డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ..ఈ రోజు భారతదేశ స్టార్టప్‌లు మరియు ఆర్ అండ్ డి ఫలితాలు ప్రపంచ ప్రమాణాలను నిర్దేశిస్తున్నాయని అలాగే ప్రపంచంతో సమానంగా ఉన్నాయని చెప్పారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో భారతదేశ స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ ప్రపంచ లోనే చ గ్లోబల్ ర్యాంకింగ్‌ను సాధించిందని తెలిపారు.

న్యూఢిల్లీలో శ్రీ వద్మావతి వేంకటేశ్వర ఫౌండేషన్ ఏర్పాటు చేసిన శ్రీరామకృష్ణ పరమహంస గ్రాంట్స్ అవార్డు వేడుకలో డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రసంగించారు.

సమిష్టి ప్రయత్నాల ప్రయోజనాలను పొందేందుకు అకాడెమియా, స్టార్టప్‌లు, పరిశోధనా సంస్థలు మరియు పరిశ్రమల వంటి అన్ని వాటాదారుల మధ్య సమన్వయాన్ని పెంపొందించాలని మంత్రి పిలుపునిచ్చారు.

శాస్త్రీయ పరిశోధన మరియు అభివృద్ధిలో భారతదేశం ముందుండాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. ప్రభుత్వం 2025 నాటికి టీబీ రహిత భారత్ లక్ష్యాన్ని నిర్దేశించింది. కోవిడ్ మహమ్మారి సమయంలో బయోటెక్నాలజీ విభాగం ప్రపంచంలోనే మొట్టమొదటి డిఎన్ఏ ఆధారిత వ్యాక్సిన్‌ను తయారు చేసింది.

గత మూడు నుండి ఐదు దశాబ్దాలలో భారతదేశం అంటు వ్యాధి నుండి నాన్ కమ్యూనికేబుల్ వ్యాధులకు మారిందని అన్నారు. ''గర్భధారణ సమయంలో మధుమేహం నిర్వహణ డబ్ల్యూహెచ్ఓ మార్గదర్శకాలు ఒక సమూహంచే రూపొందించబడ్డాయి''అని డాక్టర్ జితేంద్ర సింగ్ వ్యాఖ్యానించారు.

వర్తమాన శాస్త్రవేత్తలకు గుర్తింపు ఇచ్చినందుకు శ్రీ వద్మావతి వేంకటేశ్వర ఫౌండేషన్‌ను అభినందిస్తూ పాశ్చాత్య దేశాలకు భిన్నంగా దాతృత్వ సంస్కృతి భారతదేశంలో ఇంకా పుంజుకోలేదని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. ప్రభుత్వ ప్రయత్నాలను రెట్టింపు చేయడానికి ఆర్ అండ్ డిలో మరింత ప్రైవేట్ భాగస్వామ్యాన్ని కూడా ఆయన సూచించారు.

విశిష్ట వృత్తిదారులు సమాజానికి తిరిగి అందించడం సమాజానికి కొంత ప్రయోజనం చేకూర్చడానికి మించిన గొప్ప పని లేదని మంత్రి అన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ జితేంద్ర సింగ్ బయోమెడికల్ సైన్సెస్ అండ్ అగ్రికల్చరల్ సైన్సెస్‌లో పరమహంస గ్రాంట్స్ అవార్డులను ప్రదానం చేశారు.

ఖట్మండు, అండమాన్ నికోబార్ దీవుల్లో భూకంపం

న్యూఢిల్లీ ఏప్రిల్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: నేపాల్ దేశంలోని ఖట్మండు, భారతదేశంలోని అండమాన్ నికోబార్ దీవుల్లో శనివారం భూకంపం సంభవిం చింది. నేపాల్ దేశ రాజధాని నగరమైన ఖట్మండ్ లో శనివారం తెల్లవారుజామున 3.04 గంటలకు భూకంపంవచ్చిందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ వెల్లడించిం ది. 25కిలోమీటర్ల లోతులో సంభవించిన ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 3.5 గా నమోదైందని అధికారులు చెప్పారు. ఫిబ్రవరి నెలలో సంభవించిన భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.2గా నమోదైంది. గతంలో సంభవించిన భూకంపం వల్ల నేపాల్ దేశంలో భారీ నష్టం సంభవించిం ది.భారతదేశంలోని అండమాన్ నికోబార్ దీవుల్లోనూ శుక్రవారం రాత్రి 11.56 గంటలకు భూకంపం సంభవించింది. 28 కిలోమీటర్ల లోతులో సంభవించిన భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.0గా నమోదైందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ తెలిపింది. మార్చి 24వతేదీన కూడా అంబికాపూర్, ఛత్తీస్ ఘడ్ ప్రాంతాల్లో భూమి కంపించింది. పోర్ట్ బ్లెయిర్ కు 140 కిలోమీటర్ల దూరంలోని అండమాన్ నికోబార్ దీవుల్లో భూమి కంపించిందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ ట్వీట్ చేసింది.

కౌలు రైతుల గోడు పాలకులకు పట్టదా!

-తెలంగాణా రైతు హక్కుల సదన సమితి రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్ము ప్రేం సాగర్ యాదవ్

హైదరాబాద్ ఏప్రిల్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కౌలు రైతుల గోడు పాలకులకు పట్టదా కవులు రైతులకు కన్నీటి బాధలు రైతు నష్టపోతున్నాడు రాష్ట్రంగానే ఏదో విధంగా వారిని వారికి ప్రోత్సాహాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణా రైతు హక్కుల సదన సమితి రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్ము ప్రేం సాగర్ యాదవ్ పేర్కన్నారు. తగినంత భూమి లేని రైతులు పొలాన్ని కౌలుకు తీసుకొని సాగు చేస్తారన్నారని, సొంత భూమి ఉన్న రైతులే పంటలు చేతికి రాక, వచ్చిన పంటలకు గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నారు. అప్పుల పాలవుతున్నారు. బ్యాంకుల సాయం అందక కౌలు రైతుల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. కౌలు రైతులకు రుణాలు ఇప్పించి ఆదుకుంటామని ప్రభుత్వం చెప్పడమే కానీ ఆచరణలో లేదని విమర్శించారు. కష్టపడి పంట పండించే రైతులకు రైతుబంధు రాకపోగా కనీసం ప్రభుత్వపరంగా వచ్చే సబ్సిడీలు కూడా అందడం లేదని, కౌలు రైతు ధాన్యం అమ్మినా కూడా నష్టపోవాల్సి వస్తుందన్నారు. తాను పండించిన పంటను అమ్ముకోవాలంటే పట్టాదార్ పాస్ పుస్తకం తప్పనిసరి అవుతుంది. అలాగని తనకు తెలిసిన పట్టాదారు నుండి పాస్ పుస్తకాన్ని తీసుకెళ్లి ధాన్యాన్ని అమ్ముకుంటే అతడు బ్యాంకుల్లో రుణాలు ఉంటే అట్టి రుణ డబ్బును పట్టుకొని మిగతా డబ్బులు అందజేస్తున్నారని ప్రేమ్ సాగర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కోలు రైతులకు రుణ అర్హత కార్డులను అందించాలని అన్నారు.. పొలం యజమానులు అగ్రిమెంట్ రాసిచ్చిన వారినే కౌలు రైతులుగా అధికా రులు గుర్తిస్తున్నారు. అయితే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు తమకు రద్దువుతాయన్న భయం తో పొలం యజమానులు కౌలు రైతులకు అగ్రిమెంట్లు రాసివ్వడం లేదు. పొలం యజమాని హామీ పత్రం ఉంటేనే కౌలు రైతులు ఇస్తామని బ్యాంకు అధికారులు అంటున్నారు. ఇదేకాకుండా రైతుభరోసా, రాయితీ విత్తనాలు, సూక్ష్మ పోషకాలు, నష్టపరిహారం చాలా మంది కౌలు రైతులకు అందడం లేదన్నారు. అగ్రిమెంటు లేని రైతులను కౌలు రైతులుగా గుర్తించి ఆదుకోవాలని ప్రేంసాగర్ యాదవ్ డిమాండ్ చేసారు.

మెడికల్ షాపులో మందుల కొనుగోలుపై రాయితీ కల్పించాలి

- డ్రగ్స్ కంట్రోలర్ అడ్మినిస్ట్రేషన్ ఎడికి ఖమ్మం ప్రెస్ క్లబ్ వినతి

ఖమ్మం,ఏప్రిల్ 1: (నేటినిజం ప్రతినిధి): మెడికల్ షాపులలో మందుల కొనుగోలుపై 20 శాతం మేర రాయితీ కల్పించాలని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ఆధ్వర్యంలో జర్నలిస్టుల ప్రతినిధుల బృందం ఉమ్మడి ఖమ్మం జిల్లా డ్రగ్స్ కంట్రోలర్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ జి.ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు.

శనివారం నూతన కలెక్టరేట్ లో ఏడి జి. ప్రసాద్ ను జర్నలిస్టుల బృందం కలిసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు కోసం విధి నిర్వహణలో జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇటు ప్రభుత్వానికి ఆటు ప్రజలకు వారధిగా ఉండే జర్నలిస్టులు, వార్త సేకరణలో భాగంగా అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని తెలిపారు.

ప్రజాస్వామ్యం పరిరక్షణకు పాటుపడే ఫోర్త్ ఎస్టేట్ జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు రాయితీ రూపేనా చేయూతను జనరల్ మెడికల్ షాపులు, ప్రైవేట్ ఆస్పత్రిలో ఉన్న మెడికల్ షాపులలో 20 శాతం రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ సారధ్యంలో టియుడబ్ల్యూజే(టి.జె.ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ సూచన మేరకు జర్నలిస్టుల శ్రేయస్సు కోసం అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా డ్రగ్స్ కంట్రోలర్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ జి. ప్రసాద్ స్పందిస్తూ...వార్త సేకరణలో భాగంగా జర్నలిస్టులు నిరంతరం పనిచేస్తూనే ఉంటారని, వారి ఆరోగ్య పరిస్థితులను పరిగణలోకి తీసుకొని అన్ని మెడికల్ షాపులలో జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు రాయితీ కల్పించేందుకు తప్పకుండా కృషి చేస్తానని జర్నలిస్టులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (టి.జె.ఎఫ్)జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కీ గోపి, సహాయ కార్యదర్శిలు జీవన్ రెడ్డి, పానకాలరావు, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, బండి కుమార్, ప్రజా జ్యోతి శ్రీనివాస్, వేల్పుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఆపరేషన్ సద్వినియోగం చేసుకోవాలి

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 1:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ విజేత ఆర్థో హాస్పిటల్ లో నిర్వహిస్తున్న ఫ్రీ రాడ్ రిమూవల్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని ఆర్థోపెడిక్ డాక్టర్ హరికృష్ణ ఒక ప్రకటనలో కోరారు. క్యాంపులో భాగంగా ఉచితంగా ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

రేవంత్‌ట్వీట్‌లో ప్రస్తావించిన ఈ బావా బావమర్దులు ఏవరు ?

హైదరాబాద్ ఏప్రిల్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్) టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజ్ కేసు లో టీఎస్‌పీఎస్సీ ఉన్నతాధికారులను విచారించాలని సిట్ అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగా టీఎస్‌పీఎస్సీ సెక్రటరీ అనితా రామచంద్రన్ టీఎస్‌పీఎఎస్సీ కమిటీ సభ్యుడు లింగారెడ్డి కి సిట్ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ ఘటనపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. పనిలో పనిగా మంత్రి కేటీఆర్‌ను ఉద్దేశిస్తూ సెటైర్ విసిరారు. "టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్.. తీగలాగితే ప్రగతిభవన్ డొంక కదిలిందా?.. విచారణలో 'బావ'.. తెలంగాణ సీఎంవోలో బావమరిది?.. మీకు అర్థం అవుతుందా "పరువు" గల కేటీఆర్ గారూ...?" అంటూ రేవంత్ ట్వీట్ చేశారు. ట్వీట్‌తో పాటు టీఎస్‌పీఎఎస్సీ కమిటీ సభ్యుడు లింగారెడ్డి బయోడేటాను జతచేస్తూ రేవంత్ ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. ప్రస్తుతం రేవంత్ ట్వీట్ వైరల్‌గా మారింది. అసలు రేవంత్ ట్వీట్ చేసి బావా.. బావమర్దులు ఎవరనే దానిపై జోరుగా చర్చ జరుగుతోంది. ట్వీట్‌లో రేవంత్ ప్రస్తావించిన ఈ బావా బావమర్దుల్లో ఒకరు గతంలో సీఎంవోలో పనిచేసిన ఒక రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి అనే చర్చ పొలిటికల్ సర్కిల్స్‌లో బలంగా వినిపిస్తోంది.

కాగా.. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజ్ కేసులో సిట్ విచారణ వేగవంతంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు నిందితులను విచారించిన సిట్ అధికారులు.. టీఎస్‌పీఎస్సీ సభ్యులను విచారించేందుకు సిద్ధమైంది. పలువురు టీఎస్‌పీఎస్సీ సభ్యులు నోటీసులు కూడా జారీ చేసింది. ఈ క్రమంలో నోటీసులు అందుకున్న టీఎస్‌పీఎస్సీ సెక్రటరీ అనితా రామచంద్రన్ సిట్ విచారణకు హాజ రయ్యారు. దాదాపు రెండు గంటల పాటు అనితను సిట్ అధికారులు విచారించారు. ప్రశ్నాపత్రాల లీకేజీ కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న ప్రవీణ్... అనితా రామచంద్రన్ వద్ద పీఏగా పనిచేశాడు. ఈ క్రమంలో ప్రవీణ్‌కు సంబంధించిన అంశాలలతో పాటు టీఎస్‌ఎస్సీలోని అడ్మినిస్ట్రేషన్, కాన్ఫిడెన్షియల్ విభాగంపై స్టేట్మెంట్‌ను సిట్ రికార్డు చేసింది.

నేడు భద్రాచలం నియోజకవర్గంలో పొంగులేటి పర్యటన

ఖమ్మం,ఏప్రిల్ 1: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి భద్రాచలం నియోజకవర్గంలో ఆదివారం పర్యటించనున్నారు. పర్యటనలో భాగంలో వాజేడు, వెంకటాపురం, చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలాల్లోని పలు గ్రామాలను సందర్శిస్తారు.ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఆయా గ్రామాల్లోని పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదారుస్తారన్నారు.పలు శుభకార్యక్రమాలకు కూడా హాజరవుతారని తెలిపారు.కావున ఈ పర్యటనలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

కౌలు రైతుల గోడు పాలకులకు పట్టదా!

-తెలంగాణా రైతు హక్కుల సదన సమితి రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్ము ప్రేం సాగర్ యాదవ్

హైదరాబాద్ ఏప్రిల్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కౌలు రైతుల గోడు పాలకులకు పట్టదా కవులు రైతులకు కన్నీటి బాధలు రైతు నష్టపోతున్నాడు రాష్ట్రంగానే ఏదో విధంగా వారిని వారికి ప్రోత్సాహాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణా రైతు హక్కుల సదన సమితి రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్ము ప్రేం సాగర్ యాదవ్ పేర్కన్నారు. తగినంత భూమి లేని రైతులు పొలాన్ని కౌలుకు తీసుకొని సాగు చేస్తారన్నారని, సొంత భూమి ఉన్న రైతులే పంటలు చేతికి రాక, వచ్చిన పంటలకు గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నారు. అప్పుల పాలవుతున్నారు. బ్యాంకుల సాయం అందక కౌలు రైతుల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. కౌలు రైతులకు రుణాలు ఇప్పించి ఆదుకుంటామని ప్రభుత్వం చెప్పడమే కానీ ఆచరణలో లేదని విమర్శించారు. కష్టపడి పంట పండించే రైతులకు రైతు బంధు రాకపోగా కనీసం ప్రభుత్వపరంగా వచ్చే సబ్సిడీలు కూడా అందడం లేదని, కౌలు రైతు ధాన్యం అమ్మినా కూడా నష్టపోవాల్సి వస్తుందన్నారు. తాను పండించిన పంటను అమ్ముకోవాలంటే పట్టాదార్ పాస్ పుస్తకం తప్పనిసరి అవుతుంది. అలాగని తనకు తెలిసిన పట్టాదారు నుండి పాస్ పుస్తకాన్ని తీసుకెళ్లి ధాన్యాన్ని అమ్ముకుంటే అతడు బ్యాంకుల్లో రుణాలు ఉంటే అట్టి రుణ డబ్బును పట్టుకొని మిగతా డబ్బులు అందజేస్తున్నారని ప్రేమ్ సాగర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోలు రైతులకు రుణ అర్హత కార్డులను అందించాలని అన్నారు.. పొలం యజమానులు అగ్రిమెంట్ రాసిచ్చిన వారినే కౌలు రైతులుగా అధికా రులు గుర్తిస్తున్నారు. అయితే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు తమకు రద్దువుతాయన్న భయం తో పొలం యజమానులు కౌలు రైతులకు అగ్రిమెంట్లు రాసివ్వడం లేదు. పొలం యజమాని హామీ పత్రం ఉంటేనే కౌలు రైతులు ఇస్తామని బ్యాంకు అధికారులు అంటున్నారు. ఇదేకాకుండా రైతుభరోసా, రాయితీ విత్తనాలు, సూక్ష్మ పోషకాలు, నష్టపరిహారం చాలా మంది కౌలు రైతులకు అందడం లేదన్నారు. అగ్రిమెంటు లేని రైతులను కౌలు రైతులుగా గుర్తించి ఆదుకోవాలని ప్రేంసాగర్ యాదవ్ డిమాండ్ చేసారు.

సుకేషుని లీలలు: జైల్లోనే చికెన్ పార్టీలు.. మగువలతో మీటింగులు

న్యూ డిల్లీ ఏప్రిల్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);జైలు అంటే ఎంతో క్రమశిక్షణతో ఖైదీలను కట్టడి చేసే ఒక సంక్లిష్టమైన వలయం. కానీ ఈ వలయం అనే పద్మవ్యూహాన్ని కూడా ఛేధించిన అర్జునుడు కాన్ మేన్ సుకేష్ చంద్రశేఖర్. 200 కోట్ల స్కామ్ లో బుక్కయినా కానీ అతడు జైల్లో రారాజులా సౌకర్యాలను అనుభవించాడు. జైల్లో అతగాడి లీలల గురించి తవ్వే కొద్దీ విస్తుగొలిపే నిజాలు బయటపడుతున్నాయి. ఆ మేరకు ప్రముఖ మీడియాల్లో తాజా కథనాలు సంచలనాలుగా మారుతున్నాయి.మోసగాడు సుఖేష్ చంద్రశేఖర్ తీహార్ (ఢిల్లీ) జైల్లో ఉన్నప్పుడు అతడిని కలిసేందుకు అతడి భార్య లీనా మరియా పాల్ వీలున్నప్పుడల్లా వచ్చేవారట. అక్కడికి వచ్చి తనతో ఎంతో సమయం గడిపి వెళ్లేవారట. ఆమె వచ్చేందుకు జైలర్లు కానీ ఇతర అధికారులు కానీ అడ్డు చెప్పేవారు కారు. అంతేకాదు.. జైలునే సుకేష్ తన ఆఫీస్ గా మార్చుకున్నాడు.ఆ పరిసరాల్ని ఎంతో విలాసవంతంగా మార్చాడు. వినోదం వార్తల కోసం టెలివిజన్.. ఫ్రిడ్జ్.. బెడ్ నహా ఇతర సౌకర్యాలను సమకూర్చుకుని అతడు సుఖించిన తీరు మామూలుగా లేదు! అంటూ సదరు కథనం పేర్కొంది.అతడిని జైల్లో కలిసేందుకు ప్రియురాలు జాక్విలిన్ ఫెర్నాండెజ్.. నోరా ఫతేహి సహా దాదాపు 20 మంది టాప్ మోడల్స్ కూడా వచ్చి వెళ్లారని ఇందులో మరికొందరు నటీమణులు కూడా ఉన్నారని కూడా తాజా దర్యాప్తులో తేలింది. ముఖ్యంగా అతడు జైలును ఒక కార్పొరెట్ ఆఫీస్ లా మార్చుకుని కార్యకలాపాలు కొనసాగించేవాడనే నిజం విస్తుగొలుపుతోంది.అంతగా ఆ జైలర్లు సహకరించారన్న కథనాలు వేడెక్కిస్తున్నాయి. సుకేషుని లీలలు భోగాల గురించి ఎంత చెప్పినా తరిగేవి కావని కథనాలొస్తున్నాయి. ఇక సుకేష్ స్నేహితురాళ్లు జాక్విలిన్ ఫెర్నాండెజ్

కార్బైడ్ రహిత మామిడి మేళా ప్రారంభం

– ఆదర్శ రైతు భానోత్ లక్ష్మణ్ నాయక్

ఖమ్మం,ఏప్రిల్ 1: (నేటినిజం ప్రతినిధి): గత 11 సంవత్సరాలుగా స్థానిక పెవెలియన్ గ్రౌండ్ లో కార్బైడ్ రహిత మామిడి మేళ ద్వారా ఖమ్మం నగర ప్రజలకు వివిధ రకాల మామిడిపళ్ళను సరసమైన ధరలకు అందజేస్తున్నారు. ఖమ్మం జిల్లాలోని కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన ఆదర్శ రైతు బానోతు లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో వినియోగదారులకు మామిడి మేళ ద్వారా కార్బైడ్ రహిత మామిడిపండ్లను అందుబాటులోఉంచుతున్నారు. ఎలాంటి రసాయనిక పదార్థాలు వాడకుండా ట్రైలల్లో,రైఫినింగ్ చాంబర్ ద్వారా ఈ మామిడి పండ్లను పండించి,విక్రయిస్తుంటారు. చిన్న రసం చెట్టు మామిడి పండ్లు,బంగినపల్లి పళ్ళులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం, మామిడి మేళా ద్వారా వినియోగదారులకు రెండు ఆఫర్లను ప్రకటించారు. 10 కేజీల మామిడి పండ్లను కొనుగోలు చేసే వినియోగదారులకు ఒక కేజీ మామిడిపళ్ళను ఉచితంగా అందజేస్తారు. అదేవిధంగా ఐదు కేజీల మామిడి పండ్లను కొనుగోలు చేసే వినియోగదారులకు 1/2 కేజీ మామిడి పండ్లను ఉచితంగా అందజేస్తారు. చిన్న రసం చెట్టు రకం మామిడి పళ్ళు కేజీ ధర 80 రూపాయల మేరకు ఉంది. వినియోగదారులకు నాణ్యమైన మామిడిపళ్ళను గత 11 సంవత్సరాలుగా అమ్ముతున్న ఆదర్శ రైతు బానోతు లక్ష్మణ్ నాయక్...వినియోగదారుల సంతృప్తి,వారి అభిరుచి మేరకు అన్ని రకాల మామిడిపళ్ళను అందుబాటులో ఉంచుతున్నారు. మామిడి మేళలో చిన్న రసం చెట్టు కూడామిడి పళ్ళు,బంగినిపల్లిలతోపాటు వినియోగదారుల కోసం చెరుకు రసం,దశేరి,

హిమాయత్,పెద్దరసం, సువర్ణరేఖ,ఆల్ ఫన్ సో,మల్లిక,పచ్చడి మామిడికాయలు,తెల్ల గులాబీ,జలాలు, నీలం వంటి మరెన్నో నాటు రకాల మామిడి పళ్ళు లభిస్తాయి. మామిడి మేళాను వినియోగదారులు సందర్శించండి మధురమైన మామిడిపండ్ల రకాలను ఆస్వాదించండి...అంటూ ఉత్తమ ఆదర్శ రైతు బానోత్ లక్ష్మణ్ నాయక్ మామిడి ప్రియులకు ఆహ్వానం పలుకుతున్నారు. పెవిలియన్ గ్రౌండ్ తో పాటు వినియోగదారులకు గాంధీచౌక్ లోని మద్ది బాబురావు కాంప్లెక్స్ లో మామిడి మేళాను అందుబాటులో ఉంచారు. మామిడిపళ్ళతోపాటు ఇక్కడ పచ్చడి కాయలు కూడా అందుబాటులో ఉన్నాయి. 10 కేజీలు20కేజీలు కొనుగోలు చేసే వినియోదారులకు డోర్ డెలివరీ సౌకర్యం కూడా మామిడి మేళ నిర్వాహకులు అందుబాటులో ఉంచారు. త్వరలో 16 కేజిత ఫ్రూటీ బ్యాగ్ మ్యాంగోస్ అందుబాటులో రానున్నాయి. ఆదర్శ రైతు బానోతు లక్ష్మణ్ నాయక్ సెల్ నెంబరు 9908848371, రవీందర్ సెల్ నెంబర్ 9676828365 లకు వినియోగదారులు ఫోన్ చేసి, సంప్రదించవచ్చు.

పత్రికా ప్రకటన ఏప్రిల్ మాసం పవిత్ర మాసం

మెదక్, ఏప్రిల్ 1:(నేటినిజం ప్రతినిధి):పత్రికా ప్రకటన ఏప్రిల్ మాసం పవిత్ర మాసమని, ఎందరో మహనీయులు ఈ మాసంలో జన్మించారని రాజర్షి షా అన్నారు. ఈ నెల 5 న మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్, 14 న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవా లను పండుగల ఘనంగా జరుపుకుందామని, ఇందుకు అన్ని సంఘాలు సహకరించవలసినదిగా ఆయన కోరారు. శనివారం కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో ఎస్సి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహనీయుల జయంతి ఉత్సవాల సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్ లతో కలిసి అధికారులు, వివిధ సంఘాల నాయకులతో జయంతి ఉత్సవ ఏర్పాట్లు, నిర్వహణ పై తగు సూచనలు,సలహాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ లు దళితుల అభ్యున్నతి కోసమే కాకుండా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం పాటుపడ్డారని, అందరికీ సమ న్యాయం జరిగేలా రాజ్యాంగం లిఖించారని, అట్టి మహనీయుల జీవిత చరిత్ర , సందేశాలు, వారి ఆశలు, ఆశయాలు భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మహానీయుల ఉత్సవాలను ప్రతి గ్రామ, మండల, మునిసిపల్, జిల్లా స్థాయిలో ఘనంగా ఏర్పాటు చేయుటకు సంబంధిత అధికారులకు ఆదేశాలిస్తున్నామని అన్నారు. ఇట్టి కార్యక్రమాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చూడాలని, గ్రామాలలో టామ్ టామ్ వేయాలని జిల్లా పంచాయతీ అధికారి, మునిసిపల్ కమిషనర్లకు సూచించారు. పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ,పెయింటింగ్, పాటల పోటీలు వంటిని నిర్వహిం చాలని డీఈఓ కు, విద్యుత్ అంతరా యం కలుగకుండా చూడవలసినదిగా విద్యుత్ అధికారులకు సూచించారు. శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు సజావుగా జరిగేలా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఈ నెల 5 న ఉదయం కలెక్టరేట్ లోని ఆడిటోరియం లో నిర్వహిస్తున్న కార్యక్రమంలో నాయకులు సందేశాత్మక ఉపన్యాసం క్లుప్తంగా ఇవ్వాలని కోరారు. సమాజ సేవలో విశేష కృషి చేసిన వివిధ సంఘాల ప్రతినిధులు వివరాలిస్తే త్రిసభ్య కమిటీ లో పరిశీలించి ప్రశంసాపత్రాలు అందజేస్తామని అన్నారు. అదేవిధంగా వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు మొదటి,ద్వి తీయ,తృతీయ బహుమ తులు అందజేస్తామన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించిన డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని, పట్టణం లోని వివిధ ప్రాంతాలలో ఉత్సవా లపై ఈ నెల 16 వరకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, ర్యాలీకి అనుమతి ంచాలని, ఎస్సి స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని, అంబెద్కర్ భవన్ నిర్మిం చాలని పలువురు సంఘ నాయకులు సమావేశం దృష్టికి తేగా విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటు న్నామని. అంబెద్కర్ భవనానికి స్థల సేకరణ జరిగిందని, అంచనా వేసి టెండర్లు పిలవాల్సి ఉందని అన్నారు. ఈ సమావేశంలో డీఎస్ డిఓ విజ యలక్ష్మి, డిపిఓ సాయిబాబ, మునిసిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రభుత్వ భూములు అమ్మకానికి పెట్టారు : సీఎల్పీ నేత భట్టి

ఆదిలాబాద్, ఏప్రిల్ 1: తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టారని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మండిపడ్డారు. శనివారం బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం ఆవడంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నీళ్లు నిధులు నియమకాలు పేరుతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజలకు ఏ ఒక్కటి అందడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని రాష్ట్ర రాజధాని హైదరాబాద్ చుట్టూ ఉన్న భూములను అమ్మడానికి వేలం పెట్టాడని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు అందించాల్సిన ఈ భూములను పథకాల కోసం అమ్మకానికి పెట్టడం సిగ్గుచేటన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేదలకు ఇందిరమ్మ కాలనీలో ఏర్పాటుచేసి ఇండ్లను పంపిణీ చేయడం జరిగిందని, పేద మధ్యత మధ్యతరగతి చిన్నచిన్న ఉద్యోగస్తులకు కార్పొరేషన్, దిల్ ద్వారా, హౌసింగ్ బోర్డ్ ద్వారా ఇండ్లను నిర్మించి నిర్ణీత రేటుకు అందజేయడం జరిగిందని తెలిపారు. అలాంటి హౌసింగ్ కార్పొరేషన్, హౌసింగ్ బోర్డ్, దిల్ లను తెలంగాణ ప్రభుత్వం ఎత్తివేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను 15, 20 వేల కోట్ల రూపాయలకు అమ్మకానికి పెట్టిందని దీనిని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ దానిని మర్చిపోయారని వెంటనే నిరుద్యోగులకు నాలుగు సంవత్సరాలతో డబ్బులతో కలిపి నిరుద్యోగ భృతి అందజేయాలని డిమాండ్ చేశారు. ఇలా తప్పుడు హామీలతో మోసం చేసి గద్దెనెక్కిన ప్రభుత్వంపై చీటింగ్ కేసు పెట్టాలని అన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గంలోని నెన్నెల మండలం చిన్న వెంకటాపూర్ గ్రామ పంచాయతీలోని పొట్యాల గ్రామంలో గత కొన్ని దశాబ్దాలుగా చేసుకుంటున్న భూములను బీఆర్ఎస్ ప్రభుత్వం, అడవి అధికారులు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని, అక్కడి గ్రామస్తులు తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. వారి భూములను వారికే దక్కేలాగా పోరాటం చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గిరిజనులకు ఆదివాసులకు పోడు భూములపై పట్టాలు ఇస్తామని తెలిపారు. గతంలోని పార్లమెంట్ లో పోడు భూములపై బిల్లు చేసినప్పటికీ, ప్రభుత్వం పార్లమెంటును ధిక్కరించి రాజ్యాంగాన్ని ధిక్కరిస్తుందని మండిపడ్డారు.

ఏపీలో నేతల కోసం బీఆర్ఎస్ మళ్లీ వేట?

హైదరాబాద్ ఏప్రిల్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూ స్) తెలుగు రాష్ట్రాలు విడిపోయినా ఇక్కడి బంధాలు బంధుత్వాలు మాత్రం ఇప్పటికీ కలిసే ఉన్నాయి. రెండు రాష్ట్రాలకు వ్యక్తిగత.. బంధుత్వాలు ముడిపడిఉన్నాయి. హైదరాబాద్ లో చాలా మంది ఆంధ్రా నేతలకు వ్యాపారాలున్నాయి. ఆ కోణంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కేసీఆర్ కు కొందరు అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న ప్రచారం ఉంది. అయితే జాతీయ పార్టీగా ఎదిగిన బీఆర్ఎస్ కు అధ్యక్షుడిగా ఓ మీడియా అధినేత కం కాపు నేత దొరికాడు కానీ.. ఇక పార్టీ విస్తరణకు మాత్రం నేతల కొరత వేధిస్తోందట.. ప్రస్తుతం నేతల కోసం మళ్లీ కేసీఆర్ వేట మొదలుపెట్టినట్టు రాజకీయవర్గాల్లో ప్రచారం సాగుతోంది. వచ్చే ఎన్నికల్లో ఏపీలో పోటీచేయాలంటే బలమైన నేతలు నీతి నిజాయితీ పాపులారిటీగల వాళ్లు అవసరం. అందుకే కేసీఆర్ ఇప్పుడు పార్టీలో చేర్చుకునేందుకు నేతల కోసం వెతుకులాట మొదలుపెట్టినట్టు సమాచారం.

పార్టీలో చేరడానికి అయితే భయపెట్టినో.. బతిమాలో చేర్చుకోవచ్చు. కొన్ని అలిగేషన్ల కారణంగా నేతలే చేరిపోతారు. కానీ ఏపీలో ఇప్పుడు బలమైన వైసీపీ టీడీపీ జనసేన ఉండగా.. రాష్ట్రం విడిపోవడానికి కారణమైన బీఆర్ఎస్ లో చేరితే రాజకీయ భవిష్యత్ ఉండదన్న భయం అక్కడి నేతల్లో వ్యక్తమవుతోందట.. అందుకే కేసీఆర్ హామీలు ఇచ్చి మరీ చేర్చుకుంటున్నట్టు సమాచారం. తమకు ఏదైనా హామీలు ఇస్తేనే చేరుతామని కొందరు నేతలు అంటుండగా.. ఎవరిని చేర్చుకోవాలో తెలియక ఇబ్బంది పడుతున్నారట బీఆర్ఎస్ ఏపీ వర్గాలు. వ్యూహాత్మకంగా ఓ మాజీ సివిల్ సర్వీస్ ఉద్యోగులకు గాలం వేస్తున్నట్టు సమాచారం. ఇప్పటికే ఆలిండియా సర్వీస్ అధికారులు అయిన తోట చంద్రశేఖర్ రావెల కిషోర్ బాబులను చేర్చుకున్న కేసీఆర్ సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణకు ఆఫర్ ఇచ్చినట్టు సమాచారం. అయితే ఆయన ఏ నిర్ణయం తీసుకోలేదట.. ఇక విశాఖపట్నం నేవీ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఉన్న మాజీ డీజీపీ సాంబశివరావును కూడా లాగుతున్నారని సమాచారం.

ఇటీవల విశాఖలోనే సాంబశివరావుతో ఏపీ బీఆర్ఎస్ చీఫ్ తోట చంద్రశేఖర్ భేటి అయ్యారు. పార్టీలో చేరాలని ఆయనను కోరినట్టు తెలుస్తోంది. అయితే దీనికి ఆయన సమ్మతించినా మరో ఏడాది పాటు పదవీ కాలం ఉండడంతో అది చూసుకొని వస్తానని చెప్పినట్టు తెలిసింది.

ఇక ఏపీ సీఎంవోలో విధులు నిర్వహిస్తున్న ఓ బీసీ అధికారిని బీఆర్ఎస్ నేతలు సంప్రదించగా.. ఇంకా ఆయన ఏలాంటి స్పందన తెలియజేయలేదట.. ఇలా బీఆర్ఎస్ ఏపీలో నేతల కోసం శూలశోధన చేస్తున్నట్టు సమాచారం.

టాటా మణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోజు కూలీలకు బట్టల పంపిణి

నాగోల్ ఏప్రిల్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);హైల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.జ్యోతి ఆధ్వర్యంలో నాగోల్ ప్రాంతంలో శనివారం రహదారి పైన గల కూలీలకు ప్యాంటు షర్టులను బహుకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో అనేక వేలమంది ఆకలిని తీర్చామని, నిత్యావసర సరుకులు అందజేస్తూ, పేదల అత్యవసరాలను తీర్చేందుకు తమ సంస్థ కృషి చేస్తుందని పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా నిస్వార్థంగా పేదలకు సేవ చేస్తున్న, తమ సంస్థకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పేదల అవసరాలు తీర్చడంలో ఉన్న సంతృప్తి మరెందు లోనూ లేదని ఈ సందర్భంగా ఆమె తన సంస్థ కార్యకలాపాలను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో రమణ యాదవ్ తో పాటు తమ సంస్థ కార్యకర్తలు పి. ఉషారాణి కే. ప్రవీణ్ కుమార్, ప్రేమలత జగదాంబ జి. రాజు పాల్గొన్నారని హైల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.జ్యోతి వివరించారు.

నిరుద్యోగుల విషయంలో కలిసి పోరాడుదాం

–బండి సంజయ్ , రేవంత్ రెడ్డి లకు వైఎస్సార్టీపీ అధినేత వైఎస్ షర్మిల ఫోన్

హైదరాబాద్ ఏప్రిల్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కి వైఎస్సార్టీపీ అధినేత వైఎస్ షర్మిల ఫోన్ చేశారు. నిరుద్యోగుల విషయంలో కలిసి పోరాడదామని ఇరువురు నేతలను షర్మిల కోరారు. ఉమ్మడి కార్యాచరణ సిద్ధం చెద్దామని చెప్పారు. ప్రగతి భవన్ మార్చ్ పిలుపు నిద్దామని షర్మిల సూచించారు. సీఎం కేసీఆర్ మెడలు వంచాలి అంటే ప్రతిపక్షాలు ఏకం కావాలని అన్నారు. కలిసి పోరాటం చేయక పోతే ప్రతిపక్షాలను తెలంగాణలో కేసీఆర్ బ్రతకనివ్వరని తెలిపారు. షర్మిల ఫోన్‌కాల్‌పై బండి సంజయ్, రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఉమ్మడిగా పోరాటం చేసేందుకు బండి సంజయ్ మద్దతు తెలిపారు. త్వరలో సమావేశం అవుదామని చెప్పారు. నిరుద్యోగుల విషయంలో ఉమ్మడి పోరాటానికి పూర్తి మద్దతు ఉంటుందని బీజేపీ నేత స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు కలిసి పోరాటం చేయాల్సిన సమయం ఏర్పడిందని రేవంత్ రెడ్డి అన్నారు.

కాగా... టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజ్ అంశాన్ని వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల సీరియస్‌గా తీసుకున్నారు. లీకేజ్‌లో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఇప్పటికే పలుమార్లు షర్మిల పోరాటం చేశారు. రెండు సార్లు షర్మిల పోరాటాన్ని పోలీసులు అడ్డుకోగా.. నిన్న మూడో సారి పోలీసులకు సమాచారం ఇవ్వకుండా టీఎస్‌పీఎస్సీ కార్యాలయానికి చేరుకున్నారు. టీఎస్‌పీఎస్సీ ముట్టడికి యత్నించిన షర్మిలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలతో కలిసి నిరుద్యోగుల విషయంలో పోరాడాలని షర్మిల నిర్ణయించారు. ఈ మేరకు బీజేపీ నేత బండిసంజయ్, కాంగ్రెస్ నేత రేవంత్ రెడ్డికి ఫోన్‌లు చేసి.. కలిసి పోరాడుదామంటూ షర్మిల పిలుపునిచ్చారు.

లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్, బ్రిగేడియర్ బి.డి. మిశ్రా (రిటైర్డ్) కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌తో సమావేశం -

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్, బ్రిగేడియర్ బి.డి. మిశ్రా (రిటైర్డ్) ఈరోజు కేంద్ర సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) సైన్స్, టెక్నాలజీ, ఎర్త్ సైన్సెస్; పీఎంఓ, సిబ్బంది, ప్రజాసమస్యలు, పెన్షన్లు, అణుశక్తి, అంతరిక్షం శాఖల సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తో ఇక్కడ నార్త్ బ్లాక్‌లో సమావేశం అయ్యారు. లడఖ్‌లో రాబోయే భారతదేశపు మొదటి నైట్ స్కై అభయారణ్యం పురోగతిపై చర్చించారు, అంతేకాకుండా అభివృద్ధికి సంబంధించిన అనేక ఇతర అంశాలను చర్చించారు.

లడఖ్‌లో ఏర్పాటవుతున్న భారతదేశపు మొదటి నైట్ స్కై అభయారణ్యం కేంద్రపాలిత ప్రాంతంలో ఆస్ట్రో టూరిజానికి ఊతం ఇస్తుందని, ఆదాయంతో పాటు జీవనోపాధిని పొందుతుందని డాక్టర్ జితేంద్ర సింగ్ లెఫ్టినెంట్ గవర్నర్‌కు తెలియజేశారు. "ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చడానికి సిద్ధమైన తర్వాత, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీని తన అనుకూలమైన తేదీలో ప్రారంభించవలసిందిగా అభ్యర్థిస్తాము" అని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

గత ఏడాది డిసెంబర్‌లో తూర్పు లడఖ్‌లోని హన్లే గ్రామంలో డార్క్ స్కై రిజర్వ్‌ను ప్రభుత్వం ప్రతిపాదించింది. 1,073 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న నైట్ స్కై రిజర్వ్ చాంగ్‌తంగ్ వన్యప్రాణుల అభయారణ్యంలో ఉంది.

4500 మీటర్ల ఎత్తులో హన్లేలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ ప్రపంచంలోని రెండవ–అత్యున్నత ఆప్టికల్ టెలిస్కోప్ అయిన ఇండియన్ ఆస్ట్రోనామికల్ అబ్జర్వేటరీకి ఆనుకొని ఉంది.

''ఈ డార్క్ స్కై రిజర్వ్ ప్రపంచంలోని 15 లేదా 16 రకాల్లో మాత్రమే ఉంది, ఇది రాత్రిపూట ఆకాశం అద్భుతమైన వీక్షణను అందిస్తుంది. రెయిన్ షాడో ప్రాంతంలో హిమాలయాల అంతటా ఉన్న ఎత్తు, ప్రదేశం కారణంగా, ఈ నైట్ స్కై రిజర్వ్ దాదాపు ఏడాది పొడవునా నక్షత్రాలను చూసేవారికి అనువైన ప్రదేశం, "అని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు.

నైట్ స్కై రిజర్వ్ ఆస్ట్రో టూరిజం పర్యావరణ అనుకూల కార్యకలాపాల ద్వారా జీవనోపాధిని ప్రోత్సహించడం, ఖగోళశాస్త్రం గురించి అవగాహన కల్పించడం, తగ్గిన కృత్రిమ కాంతి, వన్యప్రాణుల సంరక్షణతో శాస్త్రీయ పరిశోధనలను పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది.

లేహ్ బెర్రీ నుండి ఆహార ఉత్పత్తులను అభివృద్ధి చేయడంపై ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు, ఇది ఈ ప్రాంతంలోని పోషకాహార సమృద్ధిగా ఉన్న ఫలము.

కేంద్ర సైన్స్ ఉ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్) ఆ ప్రాంతపు ప్రత్యేకమైన ఆహార ఉత్పత్తి అయిన "లేహ్ బెర్రీ"ని ప్రోత్సహిస్తోంది, అలాగే ఇది విస్తృత స్థాయి వ్యవస్థాపకత, జీవనోపాధి అవకాశాలను కూడా కలిగిస్తుంది.

మే 2018లో ప్రధాని మోదీ లడఖ్ పర్యటనను డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రస్తావించారు, ఇందులో "లే బెర్రీ"కి మూలమైన సీ బక్‌థార్న్‌ను విస్తృతంగా సాగు చేయాలని ప్రధాని గట్టిగా సలహా ఇచ్చారు. ప్రస్తుతం వైల్డ్ సీ బక్‌థార్న్ ప్లాంట్ నుండి 10% కాయలు మాత్రమే తీయగలుగుతున్నందున, స్థానిక రైతులు, స్వయం సహాయక బృందాలు ఉపయోగించుకునేలా హార్వెస్టింగ్ యంత్రాలను కూడా సీఎస్ఐఆర్ అభివృద్ధి చేస్తోందని ఆయన అన్నారు.

ప్రధాని మోదీ లడఖ్, దేశంలోని ఇతర మారుమూల ప్రాంతాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. "మోదీ ప్రభుత్వ హయాంలో మొట్టమొదటిసారిగా, లడఖ్‌కు విశ్వవిద్యాలయం, ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేసామని, మెడికల్ కాలేజీ కూడా గత సంవత్సరం నుండి అకడమిక్ సెషన్‌లను ప్రారంభించిందని ఆయన చెప్పారు.

సరిహద్దు ప్రాంతంలో వ్యూహాత్మక అంశాలు, స్థానిక పరిపాలనా వ్యవహారాలపై కూడా ఈ సమావేశంలో చర్చించారు.

బీసీ డిమాండ్లపై కేంద్రమంత్రి రాందాస్ అద్వాలే తో బీసీ నేతల చర్చలు

న్యూ డిల్లీ ఏప్రిల్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్) కేంద్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించి ఆర్థిక , విద్య, ఉద్యోగ, శిక్షణ, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి రాందాస్ అద్వాలే ను నేడు ఢిల్లీలో కలిసి చర్చలు జరిపారు.

రాందాస్ అద్వాలే హామీ

బిజెపి ప్రభుత్వం కులాల వారిని లెక్కలు తీయడానికి సుముఖంగా ఉందని, సంబంధిత అధికారులతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రధాన మంత్రితో నరేంద్ర మోడీతో ఇతర కేంద్ర మంత్రులతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ చర్చలలో బీసీ సంక్షేమ సంఘ జాతీయ కన్వీనర్ గుజ్జు కృష్ణ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్, భూపేష్ సాగర్, వర ప్రసాద్, కె. రాము, బాషయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హౌస్ అరెస్ట్

జగిత్యాల ఏప్రిల్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్): కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్‌చేశారు. వెల్గటూరు మండలం షాహిగామ వెళ్లేందుకు సిద్ధమైన జీవన్‌రెడ్డి..ఇథనాల్ ప్రాజెక్ట్ బాధితులను(కలిసేందుకు సిద్ధం కావడంతో ముందస్తుగానే హౌస్ అరెస్ట్ చేశారు. కాగా, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని, డీసీసీ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్ లనుహౌస్ అరెస్ట్ చేయడం పట్ల టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మపురి నియోజక వర్గం వెల్కటూర్ మండలంలో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు చేయడాన్ని కాంగ్రెస్వ్యతిరేకిస్తోంద న్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తే అరెస్టులతో నిర్బంధిస్తారా అంటూ రేవంత్ మండిపడ్డారు. జీవన్ రెడ్డి, లక్ష్మణ్ కుమార్?ల్ లాంటి ప్రజా నాయకులను నిర్బంధిస్తే ప్రజాగ్రహాన్ని చవిచూడాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇథనాల్ ప్రాజెక్టు ఏర్పాటు వల్ల ఆ ప్రాంతంలో కాలుష్యం అవుతుందని, ప్రజలు, రైతులు ఇథనాల్ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ ఉద్యమిస్తున్నారని తెలిపారు. ప్రజల పోరాటానికి జీవన్ రెడ్డి, లక్ష్మణ్ కుమారులు సంఘీభావం ప్రకటిస్తే హౌస్ అరెస్ట్ చేస్తారా.. ఇది ప్రజాస్వామ్యమా..? ప్రతిపక్ష పార్టీ మండలి నాయకుడిని నిర్బంధిస్తారా..? అంటూ ధ్వజమెత్తారు. జీవన్ రెడ్డి, లక్ష్మణ్ కుమార్?లను వెంటనే విడుదల చేసి పోరాటంలో భాగస్వాములను చేయాలని కోరారు. రైతులు, ప్రజలు కోరుకున్న విధంగా విధానాలను అమలు చేయాలని, లేకపోతే కాంగ్రెస్ పార్టీ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తోందని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

అన్యాక్రాంతంగా ఇండ్లు కట్టుకొని ఉంటున్న పేదలు తమ ఇంటి స్థలాలను క్రమబద్ధీకరించుకునేందుకు దరఖాస్తులు చేసుకోవాలి

మెదక్, ఏప్రిల్ 1:(నేటినిజం ప్రతినిధి):ఎలాంటి వివాదాలు లేని ప్రభుత్వ , అసైన్డ్ భూములలో అన్యాక్రాంతంగా ఇండ్లు కట్టుకొని ఉంటున్న పేదలు తమ ఇంటి స్థలాలను క్రమబద్ధీకరించుకునేందుకు దరఖాస్తు చేసుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 30 వరకు గడువు పొడగించిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వు 58 ప్రకారం 125 చదరపు గజాలలోపు ఇంటి స్థలాలను ఉచితంగా, ప్రభుత్వ ఉత్తర్వు నెంబరు 59 ప్రకారం 125 చదరపు గజాల పైన ఉన్న ఇంటి స్థలాలకు మార్కెట్ రేటు ప్రకారం ధర చెల్లించిన వారికి పట్టాలివ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. అయితే లబ్దిదారుడు జూన్ 2, 2020 కంటే ముందు అట్టి స్థలంలో ఖచ్చితంగా ఇంటి నిర్మాణం గావించి ఉంటున్నట్లు విద్యుత్ లేదా ఇంటి పన్ను చెల్లిస్తున్న రసీదులు ప్రూఫ్ గా సమర్పించవలసి ఉంటుందని అన్నారు. అర్హులైన వారు ఈ నెల 30 లోగా సమీపంలోని మీ సేవా కేంద్రాలలో యూజర్ చార్జీలు చెల్లించి ఇంటి క్రమబద్ధీకరణకై దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఏవేని సందేహాలు, వివరాలకు సంబంధిత తహసీదార్లను సంప్రదించవలసినదిగా కలెక్టర్ సూచించారు.

గుట్టుచప్పుడు కాకుండా ఆర్టీసీ చార్జీలు పెంచిన టీఎస్ఆర్టీసీ

సాయిబాబా ఆలయంలో ఉప్పల శ్రీనివాస్ గుప్తా ప్రత్యేక పూజలు



హైదరాబాద్, ఏప్రిల్ 1:హైదరాబాద్ లోని చంపాపేట్ సాయిబాబా దేవాలయాన్ని ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా దర్శించుకొని సతీసమేతంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవాలయానికి విచ్చేసిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా-స్వప్న దంపతులకు టెంపుల్ చైర్మన్ దేవాలయ కమిటీ సభ్యులు, పండితులు, పూజారులు కలిసి స్వాగతం పలికారు. ఆ తరవాత ఉప్పల దంపతులకు సామూహిక అర్చనతో పాటు ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ ట్రస్ట్ చైర్మన్, సభ్యులు కలిసి వారిని ఘనంగా సన్మానించారు. సాయిబాబా దేవాలయం కోసం 1 లక్ష రూపాయల విలువైన ద్వారకామయి సీటింగ్ స్టోన్, చావడి మండపం నిర్మాణానికి విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా.. వారి చేతుల మీదుగా అంద చేయడం జరిగింది.

ఈ సందర్భంగా.. ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ.. సాయి బాబా స్వామివారిని దర్శనం కోసం, బాబా వారి ఆశీస్సులు పొందడం కోసం తమ కుటుంబంతో కలిసి రావడం, స్వామి వారికి అర్చన, అభిషేకం చేయడం జరిగిందన్నారు. తమ కుటుంబాన్ని చల్లగా చూడాలని, స్వామి వారి కృప, దీవెనలు ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. బంగారు తెలంగాణ కోసం బాటలు వేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వంద సంవత్సరాలు జీవించాలని, రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, రైతులు పాడి పంటలతో విలసిల్లాలని, ప్రజలందరూ ఆనందంగా వుండాలని స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు. అనాదిగా వస్తున్న హైందవ ఆచార, సంప్రదాయాలకు అనుగుణంగా, ఆధ్యాత్మికత జీవన విధానాన్ని తెలిపేలా దేవాలయాల గొప్పతనం గురించి, దేవాలయాల దర్శనంతో భక్తులకు కలిగే భాగ్యాల గురించి అందరికీ తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో.. ఆలయ కమిటీ ఛైర్ పర్సన్ అనంత లక్ష్మి, సోమ సత్యనారాయణ, నాగరాణి, కోశాధికారి సోమ శ్రీనివాస్, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

నగరాల వ్యాప్తంగా మహిళలు నాయకత్వం వహించగా చెత్త రహిత నగరాల కోసం ప్రతిజ్ఞ చేసిన 1.7 మిలియన్ మంది

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:దేశవ్యాప్తంగా చెత్తరహిత నగరాల కోసం, పారిశుద్ధ్య డ్రైవ్‌లను, సున్నా వ్యర్థాల కార్యక్రమాల కోసం వివిధ నగరాలకు చెందిన పౌరులు తమను తాము సమీకరించుకుని తొట్ట తొలి స్వచ్ఛ మషాల్ మార్చ్‌ను నిర్వహించడం ఒక అద్భుత దృశ్యం. కాశ్మీర్‌లోని బారాముల్లా నుంచి తమిళనాడులోని తిరువూరు వరకు మహిళా పరివర్తనకారులు పట్టణ పారిశుద్ధ్యం పట్ల తమ చిత్తశుద్ధిని ప్రదర్శించారు.

ప్రతి మషాల్ మార్చ్ కూడా స్వచ్ఛతకు సంబంధించి ప్రవర్తనలో మార్పు కోసం పిలుపిచ్చింది. చెత్తకు వ్యతిరేకంగా దేశంలోని 3000కు పైగా పట్టణాలలో, నగరాలలో పోరాటాన్ని ఉధృతం చేసి భారత్ చెత్తరహితంగా చేసేందుకు 29, 30, 31 మార్చి,2023న జరిగిన స్వచ్ఛ మషాల్ మార్చ్ ర్యాలలో లక్షలాది మంది స్వచ్ఛతా మహిళా పోరాట కార్యకర్తలు పాల్గొనడం కనిపించింది. పట్టణ, నగర పరిదృశ్యాన్ని పరివర్తనకు లోనుచేసేందుకు దేశంలోని నలుమూలల నుంచి చేసిన ప్రయాణం స్ఫూర్తిదాయకం. చెత్త రహిత నగరాల లక్ష్యం దిశగా వార్డు స్థాయి వరకు పౌరులను సమీకరించడాన్ని ప్రోత్సహించడం స్వచ్ఛ మషాల్ మార్చ్ లక్ష్యం.

తొలి మషాల్ మార్చ్ సున్నా వ్యర్థాల దినోత్సవం సందర్భంగా ప్రారంభమైంది. పౌరులు (ముఖ్యంగా మహిళా స్వచ్ఛతా నాయకులు అనగా స్వచ్ఛతా దూతలు) చెత్త రహిత నగరాల నిర్మాణం పట్ల తమ చిత్తశుద్ధిని పునరుద్ఘాటించేందుకు ఉత్సాహంగా ఇందులో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా ఈ ర్యాలీలలో పాల్గొని, స్వచ్ఛత స్ఫూర్తిని వేడుక చేసుకోవడం కనిపించింది.

రాత్రి, పగలు కూడా సాగిన ఈ ర్యాలీలలో మధ్యప్రదేశ్‌కు చెందిన ప్రీమియర్ స్వచ్ఛతా ఛాంపియన్ నగరాలైన భోపాల్, ఉజ్జయినిలలో స్వచ్ఛ మషాల్ మార్చ్ ర్యాలీలకు మహిళలు నాయకత్వం వహించగా, పెద్ద సంఖ్యలో పౌరులు పాల్గొనడం కనిపించింది.

పశ్చిమ బెంగాల్‌కు చెందిన మధ్యమ్‌గ్రామం, ఘటాల్ నగరాలకు చెందిన మహిళలు 30 మార్చి, 2023న శుభప్రదమైన రామ నవమి స్వచ్ఛ మషాల్ మార్చ్‌లో పాల్గొనేందుకు ముందుకు వచ్చారు.

స్వచ్ఛ మషాల్ మార్చ్ అన్నది ప్రజలలో ఎంత ప్రబలంగా ఉత్సాహాన్ని ఉత్తేజాన్నీ రేకెత్తించిందంటే, వారు భారీ సంఖ్యలో భుజంతో భుజాన్ని కలిపి నడవడం ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పట్టి చూపారు. ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్‌లోని మథురలో జరిగిన ఒక నిర్దిష్ట మార్చ్‌లో కీర్తనలు పాడడం ద్వారా ఐక్యతాభావాన్ని ప్రేరేపించడం ఒక సుందర దృశ్యంగా చెప్పుకోవచ్చు.

దేశంలోని దక్షిణాది ప్రాంతంలో తెలంగాణలోని నగరాలు, పట్టణాలలో పెద్ద సంఖ్యలో మషాల్ మార్చ్‌ను నిర్వహించడం పట్ల ప్రజలు చాలా ఆసక్తి చూపి, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలు వరంగల్, ఇల్లెందు, కొత్తూరు సహా పలు పట్టణాలు, నగరాలలో నిర్వహించారు.

అదనంగా, స్వచ్ఛ మషాల్ మార్చ్ ర్యాలీలలో పాల్గొన్నవారంతా కూడా పారిశుద్ధ్యపు మూల విలువలను అనుసరించి, బోధించి, స్వీకరించి, ఆచరించి, సందేశాన్ని వ్యాప్తి చేస్తామని స్వచ్ఛత ప్రతజ్ఞ చేశారు.

ఏరియా ఆసుపత్రిలో 13 కంటి శస్త్ర చికిత్సలు విజయవంతం

-సూపరిండెంట్ మహేష్ రావు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 1:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం రోజున 13 కంటి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించినట్లు సూపరిండెంట్ మహేష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కంటిలో వోతిబిందు పొరతో బాధపడుతూ చూపు మందగి0చి కంటి వైద్యం కోసం ఏరియా ఆస్పత్రికి వచ్చిన వారికి వైద్యుల సూచన మేరకు మోతి బిందు శస్త్ర చికిత్సలు చేయడం జరిగిందన్నారు. మల్లారంకు చెందిన లింగమ్మ, స్తంభంపల్లికితునికి మల్లవ్వ, యన్గల్ గొసికంటి నర్సవ్వ, మల్లారంకు చెందిన మల్లారం లస్మవ్వ, వేములవాడకు చెందిన నామాల వెంకటి, చిట్యాల మల్లారంకు చెందిన అంజయ్య, మల్లారం. నర్సవ్వ, జయవరంకు చెందిన అంద్రాల అంజవ్వ, మల్కాపూర్ కు చెందిన పెద్ద నర్సయ్య, ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన

ఎల్లయ్య, బండపల్లికి చెందిన లక్ష్మి నారాయణ, వర్ధవెల్లికి చెందిన వళ్ళంపెట్ల లచ్చయ్య, బోయినపల్లికి చెందిన అడేపు క్రిష్ణహారిలకు శుక్లం తొలగించి, లెన్స్ ను అమర్చి, శస్త్ర చికిత్సలు విజయవంతంగా చేయడం జరిగిందన్నారు. కంటి ఆపరేషన్ లు ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తిగా ఉచితంగా శత్రచికిత్సలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆసుపత్రి సేవలను ప్రజలు సద్వినిచేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్, కంటి వైద్య చికిత్స నివుణులు రత్నమాల, కంటి వైద్య సహాయకులు నర్సింగం, రాజేందర్, ఓటీ సిబ్బంది, ఆరోగ్య మిత్ర పద్మారావు ఉన్నారు.

పోషక ఆహారంపై అవగాహన కార్యక్రమం

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 1:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో పోషణ పక్షం అంగన్వాడీ టీచర్స్ అంజలి,పద్మల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు... గ్రామంలో దొరికిన చిరుధాన్యాలలో ఎలాంటి పోషక విలువల గురించి ఐసిడిఎస్,సిడిపిఓ సంపూర్ణంగా వివరించారు... గర్భిణులు సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జైపాల్ రెడ్డి, ఎంపీటీసీ నరసవ్వ బాల్ రెడ్డి, ఐసిడిఎస్,సిడిపిఓ ఎల్లయ్య, ఏసిడిపిఓ సుచరిత,సూపర్వైజర్ నిర్మల దేవి,సఖి సెంటర్ అడ్మిన్‌స్ట్రేటర్ రోజా, సులోచన అంజలి,మోలాన్బీ,సీఏ మంజుల, ఆశావర్కర్ సంతోష, గర్భవతులు బాలింతలు, తల్లులు,గ్రామ ప్రజలు ఉన్నారు.

భారత్ జోడో యాత్రతో భాజపాకు భయం పట్టుకుంది

-మండల కాంగ్రెస్ ఇంచార్జి కాముని వనిత

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 1:(నేటినిజం ప్రతినిధి): భారత్ జోడో యాత్రతో భాజపాకు భయం పట్టుకుందని కొనరావుపేటమండల కాంగ్రెస్ ఇంచార్జి కాముని వనిత అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడాన్ని తీవ్రంగా ఖండించారు.

అధాని ఆస్తుల పెంపుకు మద్దతుగానే మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. అన్యాయాన్ని ప్రశ్నించే గొంతులను నొక్కివేసే కార్యక్రమాలను బీజేపీ ప్రభుత్వం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందు కోసమే రాహుల్ గాంధీపై కక్షసాధింపు చర్యలకు మోడీ సర్కార్ పాల్పడుతోందంటు మండిపడ్డారు. ప్రభుత్వ ఆస్తులను మోడీ ప్రభుత్వం అమ్ము కుంటుందని అన్నారు. అనలు దొంగలను వదిలిపెట్టి అమాయకులను ఇబ్బంది పెట్టడం బీజేపీ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు.

తమ ఉనికి కోల్పోతున్నామని ఆందోళనలో బీజేపీ సర్కార్ అడ్డదారులు తొక్కుతున్నదని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీపై జరిగిన కక్షసాధింపు చర్యలను ప్రజలకు

వివరించారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక బీజేపీ పార్టీ కక్షసాధింపు చర్యలకు పూనుకుంటుందని,

ప్రజాస్వామ్య బద్ధంగా బీజేపీపై పోరడతామని అన్నారు.

కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వాలపై స్థానిక మంత్రి ఉన్నపటికి ప్రభుత్వానికి భయపడకుండా, ప్రజా సమస్యలపై ముందుండే మండలంగా కొనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ, గ్రామ శాఖ అధ్యక్షుల కార్యకర్తలకు ప్రశంసలు కురిపించారు.

రాబోయే కాలంలో భాజపా పార్టీకి దేశ ప్రజలు బడితేపూజ చేయడం ఖాయమని పేర్కొన్నారు.రాహుల్ గాంధీపై బీజేపీ పార్టీ చేస్తున్న కుటిల రాజకీయ ప్రయత్నాలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తిప్పికొడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకురాలు ముదుపు శ్రీదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టి రుక్మిణి, మండల అధ్యక్షురాలు దప్పుల అంజవ్వ, మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు చేపురి గంగాధర్, లక్ష్మారెడ్డి, గ్రామ అధ్యక్షులు మందాల లింబయ్య, బందెల సదానందం, మంగలి పెల్లి శంకర్, నిత్యానందం, దర్ర రవి, పోచయ్య, లింబయ్య, సోషల్ మీడియా కన్వీనర్ పాకాల వినయ్ గౌడ్ పాల్గొన్నారు.

నిజాంబాద్ గ్రామానికి సహాయ, సహకారాలు అందిసా

-డాక్టర్ గోలి మోహన్

-చౌడాలమ్మను దర్శించుకున్న గోలి మోహన్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 1:(నేటినిజం ప్రతినిధి): కోనరావుపేట మండలం నిజాంబాద్ గ్రామంలో



శనివారం జరిగిన చౌడాలమ్మ జాతరలో డాక్టర్ గోలి మోహన్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా యాదవ కుల సభ్యులు, యువకులు, ప్రజలు గ్రామానికి విచ్చేసిన డాక్టర్ గోలి మోహన్ ని సాధరంగా ఆహ్వానించారు. అనంతరం గోలి మోహన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎంతోమంది యువతకుడాక్టర్ గోలి మోహన్ ఆదర్శంగా నిలవడం అభినందనీయమని అన్నారు. యాదవ కులంలో ఎంతోమంది చదువుకు దూరమవుతున్నారని, ఉపాధి లేక ఖాళీగా ఉన్నారని, ఏదైనా దారి చూపాలని డాక్టర్ గోలి మోహన్ ను కోరారు. అనంతరం డాక్టర్ గోలి మోహన్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో యాదవ కులంలోని యువకులను ఉపాధి, ఉన్నతమైన చదువుల వైపు అడుగులు వెయిస్తానని అన్నారు. చదువుకొని పేదవారు ఎవరైనా ఉంటే వారిని చదివించే బాధ్యత తన భుజాలపై వేసుకుంటానని అన్నారు. రాబోయే రోజుల్లో నిజాంబాద్ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి సహకరిస్తానని అన్నారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి ఉండి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని, దానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం డాక్టర్ గోలి మోహన్ ని యాదవ సంఘం సభ్యులు శాలువాతో సత్కరించారు.

ప్రతిపక్షాల గొంతునొక్కేలా బిజెపి కుట్రపూరిత చర్యలు

-వ్యాపార సంబంధాలు బయటపెట్టినందుకే రాహుల్ గాంధీపై వేటు

-టిపిసిసి సభ్యులు నాగుల సత్యనారాయణ గౌడ్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 1:(నేటినిజం ప్రతినిధి): ప్రతిపక్షాల గొంతు నొక్కేలా కేంద్రంలోని బిజెపి సర్కార్ కుట్రపూరిత పాలన సాగిస్తుందని టిపిసిసి సభ్యులు నాగుల సత్యనారాయణ గౌడ్ అన్నారు. వేములవాడ పట్టణంలోని కాంగ్రెస్ నాయకుడు ఆది శ్రీనివాస్ నివాసంలో శనివారంవిలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నరేంద్ర మోడీ, ఆదానికి మధ్య ఉన్న ఆర్థిక, వ్యాపార, వాణిజ్య సంబంధాలను ఆధారాలతో సహా బయటపెట్టాలనే రాహుల్ గాంధీ ప్రసంగాన్ని పార్లమెంటు రికార్డులో లేకుండా చేశారని ఆయన ఆరోపించారు. అనంతరం సూరత్ కోర్టులో స్టే విధించి ఉన్న కేసును 24 గంటల్లో రీ ఓపెన్ చేసి రాహుల్ గాంధీకి శిక్ష పడేలా చేశారని, 48 గంటలు దాటకముందే అధికార నివాసం ఖాళీ చేయాలని పార్లమెంట్



కార్యాలయం నుండి ఉత్తర్వులు ఇవ్వడం వెనుక ఏ విధంగా న్యాయ వ్యవస్థను తప్పుదారి పట్టించారో స్పష్టమవుతుందని వారన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి గాంధీ కుటుంబం తన రక్తాన్ని చిందించిన విషయం విశ్వరించి, ప్రవర్తించడం బిజెపి అవివేకానికి నిదర్శంగా అని పేర్కొన్నారు. భారత్ జూడో యాత్రతో దేశ ప్రజలకు కాంగ్రెస్ పై వస్తున్న ఆదరణ చూసి బిజెపి జీర్ణించుకోవడంలేదని వారన్నారు. వారి వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్ నాయకులు సంఘ స్వామి యాదవ్, చిలుక రమేష్, చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, చీకోటి శ్రీహరి, పాత సత్యలక్ష్మి, చిలివేరి శ్రీనివాస్ గౌడ్, నాగుల రాము గౌడ్, దండుగుల తిరుపతి కోలాకాని రాజు, ఖమ్మం గణేష్, పల్లవు రాజేందర్, గే0టల ప్రకాష్, మే0డే రాజు, లింగంపల్లి కిరణ్, వరిజి మల్లేశం, ఎర్ర శ్రావణ్, మామిడాల శ్రీకాంత్, పల్లకొండ అమర్, నక్క సాయి తదితరులు ఉన్నారు.

డా. వాసా ప్రభావతి స్మారక కవితల పోటీ

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలయిన సందర్భంగా అమృతోత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో దేశభక్తి -పురోగతి - జాతీయత ప్రధానాంశాలుగా కవితల పోటీ నిర్వహించాలని పాలపిట్ట-వాసా ఫౌండేషన్ సంకల్పించాయి. సుప్రసిద్ధ సాహితీవేత్త డా. వాసా ప్రభావతి సంస్మరణార్థం నిర్వహించ తలపెట్టిన కవితల పోటీకి అమృతోత్సవాల సందర్భమే ప్రధాన వస్తువు. మనం సాధించిన స్వాతంత్ర్యం, స్వతంత్ర సమరయోధుల స్వప్నాల సాఫల్య వైఫల్యాలు, దేశప్రగతిలో మనం సాధించిందీ ఏమిటో, సాధించాల్సిందీ ఏమిటో చెప్పే కవితాంశాల్ని ఎంచుకోవాలి. కనుక 15 ఆగస్టు 2022న ప్రారంభించి ఏడాది పొడుగునా నిర్వహిస్తున్న అమృతోత్సవాల స్ఫూర్తిని ప్రతిఫలించేందుకు అనువుగా ఈ కవితల పోటీ ఉంటుంది. దేశభక్తి, జాతీయత కీలకభూమికగా తలపెట్టిన పోటీకి తమ కవితల్ని పంపించాల్సిందిగా కవులని కోరుతున్నాం.

మొదటి బహుమతి: రూ. 3000
రెండో బహుమతి: రూ. 2000
మూడో బహుమతి: రూ. 1000
ఎనిమిది కవితలకు ప్రత్యేక బహుమతులు
(ఒక్కొక్క కవితకు రూ. 500)

- దేశభక్తిని పెంపొందించే అంశాలకు ప్రాధాన్యం
- కుల, మతాల విభేదాలని మరచి శాంతి సామరస్యాలతో ప్రజలంతా పురోగామిపథంలో ప్రయాణించాలన్న భావనలకు బలం చేకూరే అంశాలు వస్తువుగా ఉండటం ఉపయుక్తం.
- వస్తుశిల్పాల మధ్య సమన్వయం ఉండాలి. బలమైన అభివ్యక్తి గల కవితలకే పోటీలో ప్రాముఖ్యం ఉంటుంది.
- కవితల నిడివికి సంబంధించి ఎలాంటి నిబంధనలు లేవు. అయితే దీర్ఘకవితలు పోటీకి పరిశీలింపబడవు. వచనకవితలు ఎన్ని లైన్లయినా ఉండొచ్చు. మీరు చెప్పాలనుకున్న విషయం పరిపూర్ణంగా కవితలో వ్యక్తమయినదో లేదో పరిశీలించుకుని పంపించండి.
- కవితలు తిప్పి పంపడం సాధ్యం కాదు. కనుక ఒక కాపీని మీ వద్ద ఉంచుకోండి. ఎవరయినా ఒకటి లేదా రెండు కవితలు మాత్రమే పోటీకి పంపించాలి.
- కవితలు ఈమెయిల్ చేయండి లేదా పోస్టు చేయండి.
- మీ పేరు, చిరునామా విడిగా రాయండి. కవితతోపాటు మీ అడ్రసు ఉండాలి.
- పోటీకి పంపించే కవితలు ఎక్కడా ప్రచురితం, ప్రసారమై ఉండ కూడదు. సోషల్‌మీడియాలో పోస్టు చేసి వుండకూడదు.
- పోటీలో బహుమతులు గెలుచుకున్న కవితలనీ, సాధారణ ప్రచురణ కింది ఎంపికయిన కవితలని పాలపిట్ట పత్రికలో ప్రచురిస్తాం.
- పోటీకి వచ్చే కవితల ఎంపికలో పాలపిట్ట-వాసా ఫౌండేషన్ నియమించే న్యాయనిర్ణేతల బృందానిదే తుది నిర్ణయం. దీనిపై ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకీ, వాదవివాదాలకీ తావు లేదు.

మాకు కవితలు పంపించడానికి చివరి తేదీ: 30 ఏప్రిల్ 2023

-కవితలు పంపించాల్సిన చిరునామా:
ఎడిటర్, పాలపిట్ట
ఫ్లాట్ నెం: 2, బ్లాక్-6, ఎం.ఐ.జి-2, ఏపిహెచ్‌బి
బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్-500 044
ఫోను: 9490099327
palapittamag@gmail.com

ఏపీలో ఏప్రిల్ 3 నుంచి ఎస్సెస్సీ పరీక్షలు

అమరావతి, ఏప్రిల్ 1:ఆంధ్రప్రదేశ్ లో ఈనెల 3 నుంచి 18 వ తేదీ వరకు పదో తరగతి ఎస్సెస్సీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఏపీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. ఈ సంవత్సరం నుంచి పదో తరగతిలో ఆరు పేపర్ల విధానంలో పరీక్షల ఉంటాయని తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు జరుగుతాయని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రత్యేక పరిస్థితుల్లో తప్ప నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని వివరించారు.

పరీక్షలు జరిగే 3,349 పరీక్ష కేంద్రాల్లోని పాఠశాలలకు రెండు పూటల సెలవులిస్తున్నట్లు బొత్స తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థులకు హాల్ టికెట్ల ఆదారంగా ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం మొత్తం 6,09,070 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని అన్నారు. వీరిలో బాలురు 3,11,329 మంది, బాలికలు 2,97,741 పరీక్షలు రాస్తున్నారని చెప్పారు. వేసవికాలం దృష్ట్యా రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు ఒంటిపూట బడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

జర్నలిస్టుల శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి : అల్లం నారాయణ

హైదరాబాద్, ఏప్రిల్ 1:తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ద్వారా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జర్నలిస్టులకు రెండు రోజులు నిర్వహించే శిక్షణ తరగతులను శనివారం ప్రారంభమయ్యాయి. స్థానిక ఇల్లందు క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ

మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, భూపాలపల్లి జెడ్పి చైర్మన్ జక్కు శ్రీహర్షిని పాల్గొని జ్యోతి ప్రజ్వాలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అధ్యక్షతన జర్నలిస్టులకు తరగతులు నిర్వహించారు.

ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ.. ప్రతి జర్నలిస్ట్ ఈ శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను మెరుగుపర్చు కోవాలన్నారు. నైతికత ఉన్న జర్నలిస్ట్ ఉత్తమ జర్నలిస్ట్ గా ఎదుగుతారని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, స్థానిక మున్సిపల్ చైర్మన్ వెంకటరాని, గ్రంథాల చైర్మన్ బుర్ర రమేష్ , కల్లెపు శోభ, నారాయణరెడ్డి, డిపిఆర్ ఓ లు శ్రీధర్, లక్ష్మణ్, శంకర్ రావు, విష్ణువర్ధన్ , మెండు రవీందర్, లెనిన్ , తడుక రాజ్ నారాయణ తరగతుల శిక్షకులు బుచ్చయ్య, మల్లేశం , వివిధ జర్నలిస్ట్ సంఘాల యూనియన్ బాద్యులు, నాయకులు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.